RNI : APTEL / 2023 / 89152

ONE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు · తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 249 · మంగళవారం 22 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



## ట్రంప్ ని చూసి ప్రపంచం హడలెత్తుతోంది !

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 21)

అమెరికా అంటే అగ్ర రాజ్యం. అక్కడ అధ్యక్షుడిగా ఉంటూ పాలించే వారు అంతా పెద్దన్నగా భావిస్తారు. అమెరికా అలా ప్రపంచ పెద్దగా ప్రపంచ పోలీసుగా అవతారం ఎత్తి తనదైన శైలిలో అంతర్జాతీయ సమాజం మీద ఆధిపత్యం చేస్తూ వస్తోంది. అయితే గత పాలకుల విషయం ఒక ఎత్తు అయితే ప్రస్తుతం పాలిస్తున్న డొనాల్డ్ ట్రంప్ తీరు వేరు అన్నది గత రెండేళ్లుగా అందరికీ అర్థం అయిన విషయమే. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆయన దుందుడుకు చర్యలతో ఈ రోజుల ప్రపంచం హడలిపోతోంది. అంతే కాదు భారీ మూల్యం చెల్లిస్తోంది. ఈ రోజున పేద దేశాల నుంచి వర్ధమాన దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలే కాదు అభివృద్ధి చెందిన దేశాలు కూడా ▶ 2లో

## జగన్ క్రిమినల్ గ్యాంగులను వదిలే ప్రసక్తి లేదు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 21)

అమరావతి: పూజించాల్సిన గురువులపై దాడి చేసిన జగన్ క్రిమినల్ గ్యాంగులను వదిలే ప్రసక్తి లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. వైకాపా ప్రేరేపిత రౌడీ షీటర్లు, గంజాయి– బ్లేడ్ బ్యాచుల పనిపడతామని.. ప్రభుత్వ బడులు, టీచర్ల జోలికి ఆ పార్టీ రావడం మానుకోవాలని హెచ్చరించారు. విజయవాడలో స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైకాపా నేతల దాడిని ఖండిస్తూ మంత్రి లోకేశ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. "అందరూ దైవంలా భావించే గురువులను వైన్ షాపులకు కాపలా పెట్టిన జగన్.. ఉపాధ్యాయులను గౌరవిస్తారని అనుకోవడం మన భ్రమ. అత్యుత్తమ ఆటతీరుతో రాష్ట్రం, దేశం సత్తా ప్రపంచానికి చాటిన క్రీడాకారులపై.. స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు అంటూ ఫేక్ ఆరోపణలు చేసినప్పుడే ఆయన దుర్బుద్ధి బయటపడింది. స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైకాపా ఫ్యాక్షన్ ▶ మిగతా 2లో



# కుప్పంలో సీఎం చంద్రబాబు సుడిగాలి పర్యటన..

## వందల కోట్ల పనులకు శ్రీకారం



- రసాయన ఎరువులు వీడి ప్రకృతి సేద్యం వైపు మళ్లాలని రైతులకు పిలుపు
- ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం
- స్వర్ణ కుప్పం బహిరంగ సభలో లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన చంద్రబాబు
- కరవు నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేస్తామని హామీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 21)

తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు, నియోజకవర్గాన్ని 'స్వర్ణ కుప్పం'గా తీర్చిదిద్దే దిశగా వందల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఒకే రోజు పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో ఆయన పర్యటన బిజీబిజీగా సాగింది. పర్యటనలో భాగంగా రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్డీఓ, ఏఎస్పీ కార్యాలయాల భవనాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కుప్పం మున్సిపాలిటీలో రూ.38 కోట్ల విలువైన వివిధ ప్రభుత్వ పనులకు భూమిపూజ నిర్వహించారు. ▶ మిగతా 2లో

## వారందరికీ జగన్ వెల్ కం చెప్పినట్లేనా ?

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 21)

వైసీపీని వివిధ కారణాల వల్ల వీడి వెళ్ళిన వారిని తిరిగి పార్టీలోకి తెచ్చే కార్యక్రమం జరుగుతోందా అన్నదే అంతా చర్చించుకుంటున్నారు. వైసీపీ నుంచి బయటకు వెళ్ళిన వారు ఎవరూ ప్రస్తుతం హ్యాపీగా లేరు అన్నది ఒక వాస్తవంగా చెబుతున్నారు. ఎందుకంటే టీడీపీ కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి. ఇప్పటికే అక్కడ అంతా కిటకిటలాడుతున్న పరిస్థితి ఉంది. పైగా నిన్నటిదాకా ఎదురు బొదురుగా నిలిచి రాజకీయంగా కత్తులు దూసుకున్న వారు ఇపుడు ఒకే గూటికి వచ్చినా ఈక్వేషన్లు కుదరడం లేదు. దాంతో పాటు ఏ పార్టీలో చేరినా కూడా కండువా కప్పుతారు కానీ భవిష్యత్తు మీద హామీ లేదు. మరి రాజకీయాల్లో అవకాశాలే ముఖ్యం కాబట్టి వైసీపీని ▶ మిగతా 2లో



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సమన్వయంతో ముందుకెళ్తాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 21)

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిలోని అన్ని పార్టీలతో సమన్వయం చేసుకొని ముందుకెళ్తామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమవారం రాజమహేంద్రవరంలో సేవాసంకల్ప్‌లో భాగంగా భాజపా కార్యాలయంలో రక్తదాన ▶ 2లో

# పవన్ ఏం చెబుతారో... సర్వత్రా ఉత్కంఠ !



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 21)

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 22న కాకినాడ వేదికగా కీలకమైన పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జరుగుతోంది. దాంతో స్థానిక ఎన్నికల విషయంలో జనసేన వ్యూహాలు ఏమిటి ఆ పార్టీ పోటీ చేసే సీట్లు ఎన్నికల పొత్తులలో వ్యవహరించే విధానం మీద అంతటా ఆసక్తి అయితే ఉంది. ఎందుకంటే 2024 ఫార్ములాను జనసేన నేతలు ఇప్పటికే కాదు కూడదని చెప్పారని అంటున్నారు. అంతే కాదు 30 శాతం సీట్లు తమకు దక్కాలని కోరుకుంటున్నారు అని కూడా ప్రచారంలో ఉంది. అయితే అదే సమయంలో జనసేన అగ్ర నేత మంత్రి నాదెండ్ల మనోహర్ విశాఖలో జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడుతూ బలం ఉన్న చోటనే జనసేన పోటీ పడాలని సూచించినట్లుగా వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఈ కీలక సమావేశం మీద అందరి ఫోకస్ ఉందిపుడు. ▶ 2లో

## మద్యం ముడుపులపై జగన్ ఎందుకు మాట్లాడటం లేదు?

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 21)

వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.3,200 కోట్ల మద్యం కుంభకోణంపై జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు సమాధానం చెప్పడం లేదని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి నిలదీశారు. 'నాసిరకం, కల్తీ మద్యం అమ్మకాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు. విషపూరిత మద్యం తాగలేక కల్తీసారా సేవించి



ఏలూరు జిల్లాలో 27 మంది బలైంది జగన్ మూలంగా కాదా? ఐదేళ్ల వైకాపా పాలనలో మద్యం తాగలేక కొందరు వైట్‌నర్ తాగి ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని మరిచిపోయారా?' అని ప్రశ్నించారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'జిల్లాల పరిధిలో నిర్వహించే మద్యం రవాణా కాంట్రాక్టుల్ని వైకాపా ప్రభుత్వం రాష్ట్రస్థాయికి మార్చింది. రవాణా రేట్ల పెంపు ద్వారా రూ.400 కోట్లు దోచేశారు. మద్యం దుకాణాల్లో ఔట్‌సోర్సింగ్ నియామకాల ద్వారా రూ.500 కోట్లు దోచారనే విషయాలు బయటకొస్తున్నాయి. సిబ్బంది నియామకాలు, ▶ 2లో

## పశ్చిమాసియా ఉద్రిక్తం.. ఇరాన్‌లో 'కోడ్ 100' అమల్లోకి..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 21)

పశ్చిమాసియాలో ఘర్షణలు ఎప్పుడు ఏ రూపం దాల్చుతాయో తెలియని ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరాన్ తన సాయుధ దళాలకు "కోడ్ 100" (జశీసవ 100) అలర్ట్‌ను జారీ చేసినట్లు సమాచారం. ఈ అలర్ట్‌ను ఆ దేశ అత్యున్నత స్థాయి సైనిక సన్నద్ధతగా రక్షణరంగ నిపుణులు అభివర్ణిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు ▶ మిగతా 2లో

## వైసీపీ ఆందోళన నిరసన కాదు.. అరాచకం: బుద్దా వెంకన్న



- వైసీపీ నిరసన కార్యక్రమం ప్రజాస్వామ్యబద్ధం కాదన్న బుద్దా వెంకన్న
- డీఎస్సీ ప్రక్రియపై జగన్ విషప్రచారం చేస్తున్నారని మండిపాటు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 21)

విజయవాడలో వైసీపీ చేపట్టిన నిరసన కార్యక్రమం ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళన ఎంతమాత్రం కాదని, అది నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ▶ 2లో

# పవన్ ఏం చెబుతారో...
# సర్వత్రా ఉత్కంఠ !

**తీవ్ర అసంతృప్తితో :** ఇదిలా ఉంటే నాదెండ్ల మనోహర్ బలం ఉన్న చోట పోటీ పడాలని బాధ్యత కలిగిన పార్టీగా జనసేన వ్యవహరించాలని సూచించినట్లుగా ప్రచారం సాగింది. దీని మీద జనసైనికులు అయితే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అని అంటున్నారు. ఎందుకంటే ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని చాలామంది పెద్ద ఎత్తున ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ తరహా ప్రకటనలు వారి ఆశల మీద నీళ్ళు చల్లుతున్నాయి. దాంతో ఈ పరిణామాల నేపథ్యంలో జనసేన అధినేత పవన్ వెంటనే ఒక అతి ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడంతో పవన్ ఏమి చెబుతారు అన్నది అయితే చర్చకు వస్తోంది.

**పవన్ డెసిషన్ అంటే :** ఇక చూస్తే పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ అధినేత హోదాలో ఏది చెప్పినా అదే ఫైనల్ అని అంటున్నారు. ఈసారి ఎక్కువ సీట్లు తీసుకుని కూటమితో కలసి పోటీ చేస్తామని పవన్ కనుక ప్రకటిస్తే ఆ లెక్క వేరే ఉంటుందని అంటున్నారు. ఎందుకంటే దశాబ్దం పైగా జనసేన నాయకులు కానీ క్యాడర్ కానీ పార్టీ కోసం ఎంతగానో శ్రమించారు అని ఇప్పుడు వారికి గ్రౌండ్ లెవెల్ లో అధికారం అందుకునే చాన్స్ వచ్చిందని అంటున్నారు. అదే విధంగా పార్టీలో క్షేత్ర స్థాయిలో ఆశలు ఆకాంక్షలకు పవన్ నిర్ణయాలు ప్రతిబింబిస్తాయని కూడా అనేక మంది భావిస్తున్నారు. అయితే జనసేన కూటమిలో అతి ముఖ్య భాగస్వామి. కాబట్టి ఆచీ తూచీ నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. దాంతో బాలెన్స్ గానే జనసేన విధానాలు కానీ ఆలోచనలు కానీ ఉంటాయని చెబుతున్నారు. అలా కనుక చూస్తే ఏ రకమైన తీర్మానం వెలువడుతుంది అన్నది కూడా ఉత్కంఠను రేపేదిగా ఉంటుందని అంటున్నారు.

**కందులకు బాధ్యతలు :**
మరో వైపు చూస్తే జనసేన పార్టీకి సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచార సారథ్యాన్ని కో ఆర్డినేట్ చేసుకునే కీలక భూమికను మంత్రి కందుల దుర్గేష్ కి పవన్ అప్పగించారు. దీంతో ఆయన మీద మరింత కొత్త భారాలు పెరిగాయని అంటున్నారు. సౌమ్యుడిగా ఉంటూ అందరికీ కలుపుకుని పోయే కందులకు జనసేన ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ గా బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీలో హర్షం వ్యక్తం అవుతోంది అని అంటున్నారు. అలాగే జనసేన శ్రేణులను ఏకమొత్తంగా ముందుకు నడిపించే సామర్థ్యం ఆయనకు ఉందని అంటున్నారు. మొత్తం మీద చూస్తే చాలా కాలం తరువాత స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట పవన్ కాకినాడలో తన పార్టీ శ్రేణులతో నిర్వహించే కీలక సమావేశం మీద జనసేన మాత్రమే కాదు ఏపీ రాజకీయ మొత్తం నిశితంగా చూస్తోంది అని అంటున్నారు.

# కుప్పంలో సీఎం చంద్రబాబు సుడిగాలి పర్యటన..

రూ.3.30 కోట్లతో పూర్తిచేసిన సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌ను, మెటీరియల్ రికవరీ కేంద్రాన్ని ప్రారంభించారు. మల్లనూరులో 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.2.70 కోట్లతో చేపట్టనున్న జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. దీంతోపాటు వ్యవసాయ ఫీడర్ల కోసం ఉద్దేశించిన 15 మెగావాట్ల పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టులను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రకృతి సేద్యమే శ్రీరామరక్ష.. రైతులకు సీఎం పిలుపు**
అనంతరం 'స్వర్ణ కుప్పం' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న చంద్రబాబు, పలువురు లబ్ధిదారులతో నేరుగా సంభాషించారు. హంద్రీనీవా కాలువ ద్వారా లబ్ధి పొందిన రైతుతో మాట్లాడుతూ.. వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని హితవు పలికారు. "వాతావరణ సమతుల్యం దెబ్బతినడం వల్లే ఎల్ నినో వంటి పరిస్థితులు ఏర్పడి వర్షాభావం నెలకొంది. దీనివల్ల కృష్ణా, గోదావరి నదులకు నీరు రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సేంద్రీయ ఎరువులు, బయోచార్ వంటి విధానాలతో భూసారాన్ని పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం. ప్రకృతి సేద్యం శ్రీరామరక్ష అనే విధానాన్ని పాటిద్దాం" అని రైతులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మంది ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని, ఈ సంఖ్యను మరింత పెంచుదామని అన్నారు. భూములను ఖాళీగా ఉంచకుండా ప్రత్యామ్నాయ పంటలు వేయాలని సూచిస్తూ, కరవు నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు.

**ప్రతి ఇంటికో పారిశ్రామికవేత్త**
ఈ సందర్భంగా పీ4 కార్యక్రమం కింద లబ్ధి పొందిన లక్ష్మి అనే మహిళ తన అనుభవాలను పంచుకున్నారు. ప్రభుత్వం, టీవీఎస్ సంస్థ సహకారంతో ఇటుకల బట్టీ ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తగా మారానని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన చంద్రబాబు.. "ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే మా కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని స్పష్టం చేశారు. టీవీఎస్, అదానీ, మెగా వంటి సంస్థలు 8900 కుటుంబాలను దత్తత తీసుకుని ఆర్థికంగా నిలబెడుతున్నాయని అభినందించారు. అలాగే, కుప్పంలోని ఓ కంపెనీలో ఉద్యోగం పొందిన సురేఖ అనే యువతిని అభినందిస్తూ, ప్రతి కుటుంబంలోనూ స్టార్టప్‌లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రావాలని ఆకాంక్షించారు.

# ట్రంప్ ని చూసి ప్రపంచం హడలెత్తుతోంది !

అతలాకుతలం అవుతున్నాయి.

**పశ్చిమాసియా చిచ్చు :** ఒకటి చెప్పి మరొకటి అన్నట్లుగా పశ్చిమాసియా చిచ్చుకుని అమెరికా రగిలినిచంది. ఇది అంతకంతకు తీవ్రం అవుతోంది. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయని చెప్పి నియంత్రణ కోసం యుద్ధం అని మొదలెట్టిన అమెరికా ఇపుడు హర్మూజ్ జల సంధి వద్దకు వచ్చి ఆగింది. ఇది మరింతగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. పశ్చిమాసియా ప్రాంతంలో అమెరికా ఇరాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం అత్యంత తీవ్రమైన స్థాయికి చేరుకోవడంతో ప్రపంచ దేశాలలో భారీ ఆందోళన కనిపిస్తోంది. పశ్చిమాసియాలో శాంతి అన్నది నెలకొనే వరకూ ప్రపంచ ఇంధన చక్రం సాఫీగా సాగే చాన్స్ లేదు. ప్రస్తుతం ఈ ఘర్షణలు ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద కేంద్రీకృతం కావడంతో అంతర్జాతీయంగా పెను ప్రభావం పడుతోంది. ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు 20 శాతం వాటా ఈ జలసంధి గుండానే జరుగుతుంది. ప్రస్తుత ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర మళ్లీ బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కును దాటి దూసుకుపోతోంది.

**విస్తరిస్తున్న చిచ్చు :** ఇక ఈ చిచ్చు కేవలం ఇరాన్ సరిహద్దులకే పరిమితం కాకుండా పశ్చిమాసియా అంతటా విస్తరిస్తోంది. ఇరాన్ మద్దతుగల యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియా రాజధాని రియాద్‌పై క్షిపణి దాడులు చేపట్టారు. అలాగే మరో కీలక జలమార్గమైన బాబ్ ఎల్-మండేబ్ పై పట్టు సాధించేందుకు హౌతీలు ప్రయత్నిస్తున్నారు. ఇరాన్ తన క్షిపణులతో జోర్డాన్ కువైట్ యూఏఈ లలోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. ప్రస్తుతం ఖతార్, పాకిస్తాన్ వంటి దేశాలు ఇరుపక్షాల మధ్య రాయబారం నడుపుతున్నప్పటికీ ఇరాన్ యుద్ధం చేస్తూనే చర్చలు జరుపుతాం అనే వ్యూహాన్ని అవలంబిస్తుండటంతో ఈ ప్రాంతంలో శాంతి స్థాపన మరింత సంక్లిష్టంగా మారిందని అంటున్నారు.

**భారీ సుంకాలతో :** అంతే కాదు అమెరికా భారీ సుంకాలను అనేక దేశాల మీద విధిస్తోంది. దీంతో భారత్ చైనా వంటి దేశాల ఆర్థిక వ్యవస్థల మీద కూడా ఇది విపరీతమైన ప్రభావం చూపిస్తోంది. ట్రంప్ దూకుడు నిర్ణయాలతో అంతర్జాతీయంగా సరఫరా గొలుసు కట్టు దెబ్బ తింటోంది అని అంటున్నారు. దాంతో అంతర్జాతీయంగా కూడా ఆర్థిక వృద్ధి రేటు గతానికి కంటే తక్కువగా నమోదు అవుతోంది అంటున్నారు. ఇక కఠినమైన వీసా నిబంధనలు

## మొదటిపేజీ తరువాయి

అమలు చేయడం ద్వారా భారతదేశంతో పాటు అనేక దేశాల యువత ఆశలకు ఆకాంక్షలకు ట్రంప్ విధానాలు గండి కొడుతున్నాయి. ఇలా ఒకటి రెండూ కాదు తన రెండేళ్ల పాలనలో ట్రంప్ తీసుకుంటున్న అనేక ఏకపక్ష నిర్ణయాలు ప్రపంచాన్ని సంక్షోభంలో పడేస్తున్నాయని అంటున్నారు. దాంతో ప్రపంచ గతిని పెద్దన్న ఏ విధంగా ప్రమాదకరమైన మలుపు తిప్పుతారో అన్న భయం అందరికీ పట్టుకుంది.

**పర్యటన రద్దుతో :** ఇపుడు కూడా చూస్తే ట్రంప్ తన క్యాంప్ డేవిడ్ పర్యటనను అర్థాంతరంగా రద్దు చేసుకుని వైట్ హౌస్‌కు తిరిగి రావడం, అమెరికా ఇరాన్ మధ్య కొనసాగుతున్న యుద్ధంలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తోంది అని అంటున్నారు. ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియా రాజధాని రియాద్‌పై క్షిపణులు డ్రోన్లతో దాడులు చేయడంతో పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మరింత ముదిరాయి. దీంతో ఇరాన్ అణు రక్షణ కేంద్రాలపై గతంలో చేసిన తరహాలోనే మరోసారి అమెరికా భారీ సైనిక దాడులు చేసే యోచనలో ఉన్నట్లు ఊహాగానాలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఈ మధ్యనే ట్రంప్ ఇరాన్ సంక్షోభంపై తాను ఒక పెద్ద నిర్ణయం తీసుకోబోతున్నానని ఆ దేశాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలా వద్దా అనే అంశంపై తీవ్రంగా ఆలోచిస్తున్నానని ప్రకటించడం కూడా ఆందోళన రేపుతోంది.

**ఇరాన్ సైతం సిద్ధం :** మరో వైపు చూస్తే అమెరికాకు ఇరాన్ ఏడు కఠిన షరతులు విధించింది. ఇపుడు జరుగుతున్న యుద్ధాన్ని ముగించి చర్చలు ప్రారంభించాలంటే అమెరికా తమ ఏడు షరతులను అంగీకరించాలని డిమాండ్ చేస్తోంది. అమెరికా అన్ని వైపులా యుద్ధాన్ని ఆపడంతో పాటు తమ స్తంభింపజేసిన నిధులను విడుదల చేయడం అమెరికా విధించిన నావికా దళ దిగ్బంధనాన్ని) తొలగించడం ఈ షరతులలో ముఖ్యమైనవిగా ఉన్నాయి. తమ షరతులు అంగీకరించకపోతే నిర్ణయాత్మక యుద్ధానికి సిద్ధమని ఇరాన్ హెచ్చరించింది. మరో వైపు ఇరాన్ తన సాయుధ దళాలు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ ను అప్రమత్తం చేస్తూ దేశంలో కోడ్ 100 అత్యవసర అలర్ట్ ప్రకటించింది. ప్రస్తుతానికి దౌత్యపరమైన చర్చలకు ఇరాన్ మొగ్గు చూపుతున్నట్లు కనిపిస్తున్నప్పటికీ అమెరికా పెద్దన్న తీసుకోబోయే నిర్ణయంపైనే ఇది పూర్తి స్థాయి యుద్ధంగా మారుతుందా లేదా అనేది ఆధారపడి ఉంది. అంటే ఇపుడు ట్రంప్ ఏ స్టెప్ తీసుకుంటారు అన్నదే ప్రపంచ గమనాన్ని డిసైడ్ చేస్తుంది అన్న మాట.

# జగన్ క్రిమినల్ గ్యాంగులను వదిలే ప్రసక్తి లేదు

ముఠా శాప్ కార్యాలయం వద్ద దాడికి దిగింది. రౌడీ షీటర్లు, గంజాయి- బ్లేడ్ బ్యాచులను టీచర్లపైకి ఉసిగొల్పడం జగన్ నేర మనస్తత్వాన్ని బయటపెట్టింది. జగన్ క్రిమినల్ గ్యాంగులను వదిలే ప్రసక్తి లేదు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని లోకేశ్ స్పష్టం చేశారు.

**కేసుల నమోదుకు ఆదేశం..**
ఉపాధ్యాయులపై గూండాల దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. దాడిలో పాల్గొన్న ఎవరినీ వదిలి పెట్టవద్దని విజయవాడ సీపీకి ఆదేశాలు జారీ చేసింది. సీసీటీవీ, వీడియో ఫుటేజీల ద్వారా దాడిలో పాల్గొన్న వారిని పోలీసులు గుర్తిస్తున్నారు. నాలుగు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ర్యాలీలు, దాడుల్లో పాల్గొన్న రౌడీషీటర్లను వెంటనే అరెస్టు చేయాలన్నారు. మాచవరం, సూర్యారావుపేట, కృష్ణలంక పీఎస్‌లలో కేసుల నమోదు చేయనున్నారు. కర్రలు, రాడ్లు, రాళ్లు, గుడ్లు తేవడంపై పక్కా ప్లాన్ ఉందని పోలీసు అధికారులు అనుమానిస్తున్నారు.

# వారందరికీ జగన్ వెల్ కం చెప్పినట్లేనా ?

వీడిన మాజీలు ఇపుడు కొత్త ఆలోచనలు చేస్తున్నారు అని అంటున్నారు.

**సొంత గూటి కోసం :** వైసీపీలో ఉన్నపుడు వారి ప్లేస్ పదిలంగా ఉంది. ఎవరూ అక్కడ పోటీ కాదు, తామే ఏకచత్రాధిపత్యం గా వ్యవహరిస్తూ నిర్ణయాలు తీసుకునే వారు. కానీ వేరే పార్టీలోకి జంప్ చేసినప్పుడు పది మందిలో ఒకరుగా ఈ నేతలు నిలుస్తున్నారు. అది వారికి ప్రాథమికంగా ఇబ్బంది కలిగించేదిగా ఉంది అని అంటున్నారు. కీలక పదవులు నిర్వహించిన వారు దీనిని తట్టుకోలేకపోతున్నారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే కూటమి పార్టీలు ఏమీ పిలిచి కండువాలు కప్పడం లేదు, వస్తామంటే ఓకే చెబుతున్నారు, అక్కడ వారికి ప్రతీ నియోజకవర్గంలో కావాల్సినంత మంది నాయకులు ఉన్నారు. దాంతో కూటమి నుంచి అయితే ఉండాలని ఏమీ ఒత్తిళ్లు లేవు. మరో వైపు వైసీపీలో చూస్తే ఈ నాయకులు వదిలి వెళ్ళిన ఆ స్థానాలలో ఖాళీలు దాదాపుగా అలాగే ఉన్నాయి. దాంతో తాము సొంత గూటికి చేరి పాత స్థానాలను అందుకోవచ్చు అని పునరాలోచన చేస్తున్నారు అంటున్నారు.

**వైసీపీలో మార్పు :** ఇక ఒక్కసారి పార్టీని వీడి వెళ్ళిపోయిన వారికి గేట్లు మూసివేయడమే తప్ప తిరిగి చేర్చుకోవడం అన్నది వైసీపీ ఇప్పటిదాకా చేయలేదు. అయితే వైసీపీ అధినాయకత్వంలో కూడా గణనీయమైన మార్పు ఈ విషయంలో కనిపిస్తోంది అంటున్నారు. ఎందుకంటే మరో రెండేళ్ళ వ్యవధిలో ఏపీలో ఎన్నికలు ఉన్నాయి. జగన్ పాదయాత్ర వచ్చే ఏడాది మొదలవుతుంది. ఈ తక్కువ సమయంలో కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించినా ఆశించిన ఫలితాలు వస్తాయన్నది లేదని అంటున్నారు. మూడు పార్టీలతో కూటమి అత్యంత పటిష్టంగా ఉంది. అందువల్ల వారి వ్యూహాలకు ప్రతి వ్యూహాలు రూపొందించాలంటే రాజకీయంగా గట్టి నాయకులు అవసరం అని భావన ఉంది. అందుకే పార్టీలో మునుపటి నుంచి ఉన్న వారి సత్తా సామర్థ్యం వైసీపీకి తెలుసు కాబట్టి వారిని చేర్చుకుంటే మేలు కదా అని ఆలోచిస్తున్నారని చెబుతున్నారు.

**పెద్ద ఎత్తున చేరికలు :** ఈ ప్రచారం అయితే ఏపీలో ప్రస్తుతం పెద్ద ఎత్తున సాగుతోంది. అదే కనుక నిజం అయితే స్థానిక ఎన్నికల ముందే భారీ ఎత్తున చేరికలు ఉండొచ్చు అని అంటున్నారు. ఎందుకంటే స్థానిక ఎన్నికల్లో వైసీపీ తన సత్తా చాటాలని చూస్తోంది. ప్రతీ జిల్లాలో బలమైన నాయకత్వం ఉండాలని చూస్తోంది. ఇటీవల విజయనగరం నుంచి ఒక కీలక నేత టీడీపీలో చేరిపోయారు. క్యాడర్ కూడా డీలా పడింది అని అంటున్నారు. దాంతో తమ వైపు కూడా చేరికలు ఉంటే జోష్ పెరుగుతుందని భావించి ఈ వ్యూహాన్ని అమలు చేయనున్నారు అంటున్నారు. అయితే ఈ చేర్చుకోవడంలోనూ అందరికీ చాన్స్ దక్కుతుందా లేదా సెలెక్టివ్ గా కొందరికేనా అన్నది అయితే చూడాల్సి ఉంది. పార్టీని వీడిపోయి అదే పనిగా అధినాయకత్వం మీద విమర్శలు చేస్తూ నష్టపరుస్తున్న ఒకరిద్దరి విషయంలో ఎప్పటికీ వైసీపీలో చాన్స్ దక్కేది లేదని అంటున్నారు.

# మద్యం ముడుపులపై జగన్ ఎందుకు మాట్లాడటం లేదు?

జీతాల చెల్లింపుల వ్యవహారంలోనూ పెద్దఎత్తున అక్రమాలు జరిగాయి. మద్యం కుంభకోణంలో రూ.3,200 కోట్లు దోచుకున్నారు. ఇవన్నీ బయటపడుతుండటంతో జగన్ బెంబేలెత్తుతున్నారు. తన పత్రిక ద్వారా ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు' అని దుయ్యబట్టారు. వైకాపా ప్రభుత్వంలో అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి.. అనుకూలంగా నిర్ణయాలు తీసుకునేలా చేశారని విమర్శించారు. 'మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులను ఎందుకు పక్కన పెట్టారనే ప్రశ్నలు అప్పట్లోనే వచ్చాయి. భారీ మొత్తంలో నగదు లావాదేవీలు, కొత్త బ్రాండ్ల ప్రవేశం, ఆర్డర్ల కేటాయింపు విధానంలో మార్పులు జరిగాయి. వీటన్నిటిపైనా జగన్ సమాధానం చెప్పాలి' అని పార్థసారథి డిమాండు చేశారు.

తాడేపల్లిలోని.. అప్పటి ముఖ్యమంత్రి జగన్ నివాసంలోనే మద్యం విధానానికి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సత్యప్రసాద్ వాంగ్మూలంలో వెల్లడించారని పార్థసారథి పేర్కొన్నారు. నిజాలు బయటపెడుతున్న వ్యక్తులపై మానసిక స్థితి సరిగా లేదనే ముద్ర వేస్తున్నారని మండిపడ్డారు. 'సత్యప్రసాద్‌ను ఓఎస్‌డీగా నియమించింది అప్పటి సీఎంఓ డైరెక్షన్ ప్రకారం కాదా? ఆయన మానసిక స్థితి ఏమిటో ఆ రోజు అనుమానం రాలేదా. ఐదేళ్లు అప్పటి సీఎంఓ డైరెక్షన్‌లో చీకటి పనులు చేయించుకున్నప్పుడు సత్యప్రసాద్ ఆరోగ్యవంతుడు, మంచివాడు.. అదే వ్యక్తి మనసు మార్చుకుని నిజాలు బయటపెడుతుంటే మానసిక పరిస్థితి బాగాలేదని ముద్రవేస్తారా?' అని నిలదీశారు. 'వివేకానందరెడ్డి హత్యపైనా జగన్ వాస్తవాలు చెప్పలేకపోతున్నారు. తన తండ్రి హత్యపై మాట్లాడుతున్న సునీతకు మతి భ్రమించిందని సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయిస్తున్నారు' అని విమర్శించారు.

# వైసీపీ ఆందోళన నిరసన కాదు.. అరాచకం: బుద్ధా వెంకన్న

అరాచక చర్య మాత్రమేనని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్ధా వెంకన్న మండిపడ్డారు. పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ అధినేత జగన్ ప్రజల్లో కావాలని విషప్రచారం చేస్తున్నారని, అయితే ఆయన అబద్ధాలను నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని స్పష్టం చేశారు. ఎటువంటి పక్షపాతానికి తావులేకుండా అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని తేల్చిచెప్పారు. ప్రత్యేకించి స్పోర్ట్స్ కోటా కింద అర్హత సాధించిన క్రీడాకారులకు పారదర్శకంగా డీఎస్సీ ఉద్యోగాలు దక్కడంతో నిరుద్యోగ యువత ఎంతో ఆనందంతో ఉందని బుద్ధా వెంకన్న తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువత భద్రతకు, ఉపాధి కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తుంటే, అర్హులైన క్రీడాకారులకు న్యాయం జరగడాన్ని కూడా వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా, ఉద్యోగ రంగాల్లో సంచలనాత్మక మార్పులు తీసుకొస్తూ యువతకు మెరుగైన భవిష్యత్తును అందిస్తున్న మంత్రి నారా లోకేశ్ పై ఉన్న రాజకీయ అసూయతోనే వైసీపీ ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు ఒడిగడుతోందని, ప్రభుత్వంపై బురదజల్లే కుట్రలను ప్రజలే స్వయంగా తిప్పికొడతారని హెచ్చరించారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తం.. ఇరాన్‌లో 'కోడ్ 100' అమల్లోకి..

డొనాల్డ్ ట్రంప్ క్యాంప్ డేవిడ్ (వారాంతంలో విశ్రాంతి తీసుకునే ప్రదేశం) నుంచి షెడ్యూల్ సమయం కంటే ముందుగానే వైట్‌హౌస్‌కు తిరిగిరావడం, ఈ అలర్ట్ జారీ కావడం దాదాపు ఒకేసారి జరిగాయి. దాంతో పశ్చిమాసియాలో భీకరదాడులు జరుగుతాయా..? అనే సిగ్నల్ ప్రపంచానికి వెళ్లింది.

**ఏంటీ కోడ్ 100 అలర్ట్..?**
ఈ కోడ్ 100 అలర్ట్ (జశీసవ 100)ను ఇరాన్ సాయుధ దళాలకు అత్యున్నత స్థాయి సంసిద్ధతగా చెబుతుంటారు. ఇది అమలు చేయడమంటే.. తమ దేశంపై జరగబోయే దాడికి దీటుగా స్పందించడానికి సైనిక, భద్రతా దళాలను సంసిద్ధంగా ఉంచడమే. దళాలను అవసరమైన చోట వేగంగా మోహరించేలా, యుద్ధప్రాతిపదికన సైనిక సమాచార మార్పిడి తగ్గట్టుగా చర్యలు ఉంటాయి. దీంతో అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి భీకరదాడులు జరుగుతాయా..? అనే ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే, ఈ కోడ్ 100 అలర్ట్‌పై ఇరాన్ నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు. ప్రస్తుతం పశ్చిమాసియాలో అమెరికా మిత్ర దేశం సౌదీ అరేబియా, ఇరాన్ మద్దతున్న హౌతీ తిరుగుబాటుదారుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. సౌదీ చమురు ఎగుమతులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. కీలకమైన ఈస్ట్-వెస్ట్ ఆయిల్ పైప్‌లైన్ (పెట్రో లైన్) మూసివేయాల్సి వచ్చింది. సౌదీ రాజధాని రియాద్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. రియాద్ సహా పరిసర ప్రాంతాలపై తాము క్షిపణి, డ్రోన్ దాడులు చేసినట్లు హౌతీలు ప్రకటించగా.. వాటిని తాము అడ్డుకున్నామని సౌదీ ప్రకటించింది. హౌతీలపై దాడులకు దిగే అవకాశాలను అమెరికా పరిశీలిస్తోందంటూ ఒక దశలో వార్తలు వచ్చాయి. వాటి కోసమే ట్రంప్ క్యాంప్ డేవిడ్‌లో తన పర్యటనను కుదించుకుని షెడ్యూల్ కంటే ఒక రోజు ముందుగానే శ్వేతసౌధానికి చేరుకున్నారని పలు కథనాలు పేర్కొన్నాయి. పశ్చిమాసియాలో దాడులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉండడంతో ఆయా దేశాల్లో ఉన్న తమ పౌరులు అప్రమత్తంగా ఉండాలని అగ్రరాజ్యం సూచించింది. ఆ సమయంలో ఇరాన్ కోడ్ 100 (జశీసవ 100)ను యాక్టివేట్ చేసిందన్న మీడియా కథనాలు వెలువడ్డాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సమన్వయంతో ముందుకెళ్తాం

శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థులనే బరిలో దించుతామన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ స్థాయిలో సమన్వయ కమిటీలు సమావేశమై నిర్ణయం తీసుకుంటాయన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మంచి సానుకూలత ఉందన్నారు. గత వైకాపా ప్రభుత్వం అనేక కుంభకోణాలు చేసిందని అందుకే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా పక్కన పెట్టారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తిరుమలలో కల్తీ నెయ్యి కారకులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అప్పట్లో పెద్ద ఎత్తున మద్యం కుంభకోణం జరిగిందని, నాసిరకమైన బ్రాండ్లను రాష్ట్రంలో విక్రయించి ప్రాణాలు తీశారన్నారు. ఆ కుంభకోణంలో రూ.3200 కోట్లు కుంభకోణం జరగ్గా గత ముఖ్యమంత్రి జగన్‌కే మద్యం ముడుపులు వెళ్లాయని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేలా అందరం కలిసి ముందుకు వెళ్తామన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం బలోపేతం చేయాలని వినతి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టంబర్ 21)
ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, చల్లా మధుసూదన్‌రావు మార్కాపురం జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం మార్కాపురం జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించి పలు అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు బాలల హక్కుల పరిరక్షణలో స్వచ్ఛంద సంస్థల పాత్రను మరింత విస్తృతం చేయాల్సిన అవసరాన్ని వివరిస్తూ కమిషన్ సభ్యులకు వినతి పత్రాన్ని అందజేశారు. బాలల హక్కులు, బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ, బాలల పై హింస, వేధింపుల నిరోధం వంటి అంశాలపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలకు మరింత ప్రోత్సాహం, సమన్వయం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక పాత్ర పోషించాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాలలకు తమ హక్కుల పై అవగాహన కల్పించడంతో పాటు బాలల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
22.09.26 మంగళవారం

# రాష్ట్రంలోని యువత బంగారు భవిత కోసం కూటమి ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోంది

**యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ శ్రమిస్తున్నారు**

**వైసీపీ హయాంలోనే గ్రూప్ 1 ఉద్యోగాల్లో అక్రమాలు**

**రౌడీ షీటర్లు, గంజాయి బ్యాచ్‌తో టీచర్లపై గొడ్డలి పార్టీ అల్లరి మూకల దాడులు దుర్మార్గం**

**వైసీపీ ఫేక్ పార్టీ, గొడ్డలి పార్టీ అసత్య ప్రచారాలు యువత నమ్మొద్దు**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల రాంజనేయస్వామి**




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 21)**

మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారు... మీరు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోండి.. మీ భవిష్యత్తుకు మేము అండగా ఉంటాం అంటూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఒంగోలులోని శ్రీ హర్షిని డిగ్రీ కాలేజీలో నిర్వహించిన 'యువత భవితకు భరోసా' కార్యక్రమంలో మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల పాల్గొని విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ముందుగా విద్యార్థుల అభిప్రాయాలు, వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకుని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలోని యువత బంగారు భవిత కోసం కూటమి ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోంది. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తున్నాం. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ శ్రమిస్తున్నారు. ఏపీపీఎస్సీ ద్వారా గ్రూప్స్, పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చాం. కౌశలం ద్వారా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి వర్క్ ఫ్రమ్ హోం అవకాశాలు కల్పిస్తున్నాం. వైసీపీ హయాంలోనే గ్రూప్ 1 ఉద్యోగాల్లో అక్రమాలకు పాల్పడ్డారు. జగన్ అండ్ కో గ్రూప్ 1 ఉద్యోగాల్లో అక్రమాలకు పాల్పడి రూ. 150 కోట్లు కొల్లగొట్టారు. మేం మెగా డీఎస్సీతో పారదర్శకంగా 16 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. అది ఓర్వలేకనే వైసిపి తప్పుడు ప్రచారాలు. స్పోర్ట్స్ కోటాలో ప్రతిభ గల క్రీడాకారులకు పారదర్శకంగా ఉద్యోగాలు ఇచ్చాం, ఇందులో ఎలాంటి అక్రమాలు లేవు. ఎక్కడైనా తప్పు జరిగినట్లు నిరూపించమని టీచర్లు సవాల్ విసిరితే వైసీపీతోక ముడిచి సిగ్గు లేకుండా ఇంకా తప్పుడు ఆరోపణలు చేస్తోంది. రౌడీ షీటర్లు, గంజాయి బ్యాచ్‌తో టీచర్ల పై వైసీపీ అల్లరి మూకల దాడులు దుర్మార్గం. సమాజంలో తప్పుడు ప్రచారాలు చేస్తూ అల్లర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. వైసీపీ ఫేక్ పార్టీ, వైసీపీ అసత్య ప్రచారాలు యువత నమ్మొద్దని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ చదువు పూర్తయ్యే నాటికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని దామచర్ల తెలిపారు. ఇప్పటికే లక్షలాది మందికి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్లు వివరించారు. "మీ చదువు.. మీ భవిష్యత్తుకు పెట్టుబడి. మీరు కష్టపడండి.. మీ భవిష్యత్తుకు మేము అండగా ఉంటాం" అంటూ ఎమ్మెల్యే దామచర్ల విద్యార్థులకు భరోసా ఇచ్చారు. శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. టెక్నాలజీ రంగ అభివృద్ధితో యువతకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. యువత ఎవరు రాష్ట్రాన్ని అభివృద్ధి






# వెలిగొండ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో వంటా-వార్పు

**కలెక్టరేట్ సాక్షిగా సిపిఎం నేత సోమయ్య అరెస్టు**




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 21)**

తమ న్యాయమైన, సమంజసమైన సమస్యల పరిష్కారంతో పాటు పరిహారం కోసం పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నల్లమల సాగర్ జలాశ యం ముంపు గ్రామాల నిర్వాసితుల ఆందోళన ఆగ్రహ రూపం దాల్చింది. వంట-వార్పు పేరుతో సోమవారం శాంతియుతంగా జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాదిమంది నిర్వాసితులు పాల్గొన్నారు. పోలీసుల జోక్యంతో ఆందోళన ఉద్రిక్తంగా మారింది. సిపిఎం జిల్లా కార్యదర్శి దగ్గుపాటి సోమయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండా, పునరావాసం పూర్తిస్థాయిలో కల్పించకుండా, ప్యాకేజీ కొందరికే ఇచ్చి, 18 ఏళ్లు నిండిన యువతను గాలికి వదిలేసి హడావుడిగా రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా జలాలను విడుదల చేసింది. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముందు ప్యాకేజీ అందుకొని నిర్వాసితులకు తీయని మాటలే చెప్పారు. పాలకుల, అధికారుల మాటలు నమ్మి నిర్వాసితులు ఉన్న ఊరును వీడారు. చెట్టుకొకరు పుట్టకొకరులా నిర్వాసితులు మిగిలిపోయారు. పునరావాస కాలనీలు నేటికీ కొన్ని పూర్తి కాలేదు. కల్పించాల్సి ఉంది. కనీసం తాగునీటి వసతులు (తరువాయి 4లో...)

# పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు తోడ్పాటు

**రూ.758.31 కోట్లు చెల్లింపు**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం**

**మిస్సయిన వారు, మేజర్లకు పరిహారం చెల్లింపునకు ఉత్తర్వులు**

**ప్రాజెక్టు నిర్వాసితుల సంక్షేమానికి ప్రాధాన్యత**

**జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 21)**



పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సంక్షేమం, పునరావాసం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నిబద్ధతతో, ఉదారంగా వ్యవహరిస్తోందని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత స్పష్టం చేశారు. నిర్వాసిత కుటుంబాలకు నష్టపరిహారాన్ని వేగవంతంగా అందిస్తూ, వారందరికీ అన్ని విధాలా అండగా నిలుస్తున్నామని ఆమె తెలిపారు. ప్రాజెక్టు పరిహారం చెల్లింపులు, ప్రత్యేక సర్వే మరియు పరిశీలన ప్రక్రియలకు సంబంధించిన సమగ్ర వివరాలను జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

**జరిపిన చెల్లింపులు :** వెలిగొండ ప్రాజెక్టు కింద ఇప్పటివరకు 6,158 నిర్వాసిత కుటుంబాలకు రూ.758.31 కోట్లను చెల్లించడం జరిగిందని తెలిపారు.

**త్వరలో అందనున్న నిధులు :** మరో 439 కుటుంబాలకు సంబంధించి రూ.54.91 కోట్ల విలువైన బిల్లులను అప్‌లోడ్ చేశామని, ప్రభుత్వం నుంచి త్వరలోనే వీరికి పరిహార సొమ్ము జమ అవుతుందని తెలిపారు.

**సిఎఫ్ఎంఎస్ అప్‌లోడింగ్ :** 349 మందికి సంబంధించిన బిల్లులు ప్రస్తుతం సి ఎఫ్ ఎం ఎస్ లో అప్‌లోడ్ అవుతున్నాయని, ఇంకొక రెండు రోజుల్లో ఈ ప్రక్రియ కూడా పూర్తవుతుందని పేర్కొన్నారు.

**తాత్కాలికంగా నిలిపివేసిన కేసులు :** కోర్టు కేసులు, కుటుంబ తగాదాలు ఉన్న 18 మందికి, సరైన ప్రామాణిక ఆధారాలు చూపనందున 185 మందికి సంబంధించిన అవార్డులు ఇంకా పాస్ కాలేదని, 172 మంది అర్హత లేని వారిగా గుర్తించబడి పరిహారం నిలిపివేయబడిందని వివరించారు.

**మేజర్లు, గెజిట్ మిస్సయిన వారికి భారీ ఉపశమనం :** గతంలో గెజిట్, సామాజిక ఆర్థిక సర్వేలలో వివరాలు మిస్సయిన వారు, 31.08.2026 నాటికి 18 సంవత్సరాలు నిండి మేజర్లుగా ▶4లో

# 71.48 ఎకరాల గ్రామకంఠం భూమికి విముక్తి

**దశాబ్దకాలం నాటి సమస్యకు పరిష్కారం**

**మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో ఉత్తర్వులు**



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 21)**

ఉత్తర అద్దంకికి చెందిన 71.48 ఎకరాల భూమిని దేవదాయశాఖ రికార్డుల నుంచి తొలగించి గ్రామకంఠంగా గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ రాజాబాబు ఉత్తర్వులు ఇవ్వడంతో విముక్తి లభించి నట్లయింది. 2016కు పూర్వం ఈ భూమిలో క్రయవిక్రయాలు జరిగాయి. అనంతరం చోటు చేసుకున్న పరిణామాల వలన ఉత్తర అద్దంకి పరిధి సర్వే నంబరు 1038లోని 71.48 ఎకరాల గ్రామ కంఠం భూమిని పక్కనే గల ఇదే సర్వే నంబరు లోని 1.76 దేవాదాయశాఖ భూమిలో కలిపేశారు. దీంతో మొత్తం 73.24 ఎకరాల భూమి దేవాదాయశాఖకు చెందినట్లుగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేశారు. అందువలన ఈ భూమి లోని నివాసగృహాలు,ఖాళీ స్థలాలకు ఎలాంటి క్రయవిక్రయాలు జరగలేదు. విలువైన భూమల్లో ఎత్తయిన అంతస్తులో భవనాలు నిర్మించుకున్నప్పటికీ రిజిస్ట్రేషన్లకు నోచుకోలేదు. కాకానిపాలెం, దూదేకులపాలెం, కట్టకిందపాలెం, ఇస్లాంపేట, ముజావారిపాలెం, పెరికపాలెం, బత్తులవారిపాలెం ఏరియాలో సుమారు 2500కు పైగా నివాసగృహాలవారు పదేళ్ల పాటు తీవ్ర (తరువాయి 4లో...)

# 71.48 ఎకరాల గ్రామకంఠం భూమికి విముక్తి

మనోవేదనకు గురయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లడంతో స్పందించారు. అన్ని రకాల ఆధారాలు సమర్పించడంతో అద్దంకి ఆర్డీవో, తహసీల్దార్ సిఫారసు మేరకు 71.48 ఏకరాల గ్రామకంఠం భూమికి మోక్షం లభించినట్లయింది. సోమవారం రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఈ భూముల్లో క్రయవిక్రయాలు ప్రారంభమయ్యాయి. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవ, కృషితోనే ఇద సాధ్యమైంది.

# వెలిగొండ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో వంటా-వార్పు

### 71.48 ఎకరాల గ్రామకంఠం భూమికి విముక్తి

మచ్చుకైనా కానరావడం లేదు. కొందరికి పునరావాస కాలనీలలో ఇంటి పట్టాలు ఇచ్చిన స్థలం ఎక్కడో చూపనేలేదు. ముంపు గ్రామాలలోని నిర్వాసితులంతా కొందరు అద్దె ఇళ్లలో, అద్దె ఇల్లు దొరకని వారు ఇంకొందరు బంధువుల ఇళ్లలో, ఆ బంధువుల వద్ద కూడా అవకాశం లేని వారందరూ చెట్టు కింద, తాత్కాలికంగా వేసుకున్న గుడిసెలలో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో సిపిఎం తొలి నుండి వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు అండగా నిలబడింది. ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితుల సమస్యల పరిష్కారం, ప్యాకేజీ కోసం వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసిత పోరాట సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపట్టింది. మార్కాపురం కలెక్టరేట్ వద్ద సోమవారం నిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ వంట వార్పు కార్యక్రమం చేపట్టింది. ఈ ఆందోళనలో వందలాదిమంది నిర్వాసితులు పాల్గొన్నారు. సిపిఎం మార్కాపురం జిల్లా కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళనలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టరేట్ గేటు సమీపంలో పొయ్యి వెలిగించి వంట-వార్పు మొదలుపెట్టారు. తమకు న్యాయం చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కలెక్టరేట్ దద్దరిల్లేలా నినదించారు. మార్కాపురం సిఐ అల్తాఫ్ హుస్సేన్, మార్కాపురం పట్టణ ఎస్ఐ పి.విశ్వనాథరెడ్డి, మార్కాపురం రూరల్ ఎస్ఐ వి వేమన సివిల్ పోలీసులు, స్పెషల్ పోలీసులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిర్వాసితులపై దురుసుగా వ్యవహరించారు. కలెక్టరేట్ ఎదుట వంటా-వార్పు చేయడానికి వీలు లేదని హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నిర్వాసితులు గర్జించారు. తమ సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు ఇలాంటి ఆందోళనలు కొనసాగుతూనే ఉంటాయని హెచ్చరించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సిపిఎం నేత సోమయ్య ఏ పోలీస్ స్టేషన్లో ఉన్నది ఆచూకీ తెలియ రాలేదు. పోలీసులు సోమయ్యను గంటలకొద్దీ గోప్యంగా ఉంచారు. తర్లపాడు పోలీస్ స్టేషన్ లోసోమయను ఉంచడం జరిగింది. సాయంత్రం 6 గంటల సమయంలో పోలీస్ బందోబస్తుతో మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్కు తీసుకు రావడం జరిగింది. సోమయ్య పై కేసు బనాయించి ఇరువురి హామీల పై విడుదల చేశారు.

# రాష్ట్రంలోని యువత బంగారు భవిత కోసం కూటమి ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోంది



చేస్తున్నారు.. ఎవరు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు అనే అంశాలను విశ్లేషించే ఆలోచన శక్తిని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షిణి విద్యాసంస్థల డైరెక్టర్ హర్షిత్, డీన్ ఆంజనేయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# వెలిగొండ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో వంటా-వార్పు







మారిన వారి అభ్యర్థనలను మానవీయ కోణంలో పరిశీలించామని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి మేజర్‌కు రూ.2 లక్షలు, గెజిట్‌లో మిస్సయిన ప్రతి ఒక్కరికి రూ.12.5 లక్షలు వంతున పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ వివరించారు.

**ప్రత్యేక బృందాల విచారణ-ప్రచురించిన జాబితాలు** :ప్రభుత్వ ఆదేశాల మేరకు డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో 5 ప్రత్యేక బృందాలు అర్జీలను పారదర్శకంగా విచారణ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విచారణ ద్వారా 31.08.2026 నాటికి మేజర్లుగా గుర్తింపు పొందిన 731 మందిని, గెజిట్‌లో మిస్సయిన 321 మందిని అర్హులుగా ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ అర్హుల జాబితాలను మార్కాపురం ఆర్డీవో కార్యాలయం, అలాగే పెద్దారవీడు, మార్కాపురం, అర్ధవీడు తహశీల్దార్ కార్యాలయాలలో ప్రజల పరిశీలనార్థం ప్రచురించడమైనదని తెలియజేశారు.

**అభ్యంతరాల సమర్పణకు ఆహ్వానం** :ప్రచురించిన జాబితాలపై ఎవరికైనా ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే, వారు 24.09.2026 సాయంత్రం 5 గంటల లోపు సంబంధిత తహశీల్దార్ కార్యాలయం, మార్కాపురం ఆర్డీవో కార్యాలయం లేదా జిల్లా కలెక్టరేట్‌లో అభ్యంతర పత్రాలను అందజేయవచ్చని తెలియజేశారు. వచ్చిన అభ్యంతరాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించిన తర్వాత తుది జాబితాను ప్రకటించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేగంగా చెల్లింపులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

**ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు** :ప్రస్తుత జాబితాలో పేర్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని కలెక్టర్ భరోసా ఇచ్చారు. మిగిలిన జాబితాను జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేకంగా విచారణ చేయించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి స్థాయిలో పరిహారాన్ని అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ విజయ సునీత స్పష్టం చేశారు.

# రూ.27 కోట్లతో బద్వేల్ అభివృద్ధి పనులకు నేడు శ్రీకారం

### వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాట్లను పూర్తి చేసిన మున్సిపల్ అధికారులు



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 21)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో రూ.27 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి ప్రాజెక్టుల దిశానిర్దేశం, ప్రారంభోత్సవ కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) కింద మంజూరైన పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులను మంగళవారం ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం కృష్ణ కథనం ప్రకారం బద్వేల్ పట్టణంలో డ్రెయిన్లతో కూడిన రహదారులు, సెంట్రల్ మీడియన్, ఎల్ఈడీ స్ట్రీట్ లైటింగ్, కాలువలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు గాను జీవో నంబర్ 1067 ప్రకారం రూ.27 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో సీసీ రోడ్లు 17.79 కిలోమీటర్లు, బీటీ రోడ్లు 0.56 కిలోమీటర్లు, సెంట్రల్ మీడియన్, సెంట్రల్ లైటింగ్ 4.67 కిలోమీటర్లు మేర రోడ్లు ఇతరత్రా వేయనున్నారు. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమం బద్వేల్‌లోని నెల్లూరు రోడ్డులో గల రాఘవేంద్ర గ్రాండ్ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాటు చేశారు. వైఎస్సార్ కడప జిల్లాలోని వివిధ స్థానిక సంస్థలకు విడుదలైన రూ.266 కోట్ల ప్యాకేజీలో భాగమైన ఈ అభివృద్ధి పనుల కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.


# వెలిగొండ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో వంటా-వార్పు

కూడా మచ్చుకైనా కానరావడం లేదు. కొందరికి పునరావాస కాలనీలలో ఇంటి పట్టాలు ఇచ్చిన స్థలం ఎక్కడో చూపనేలేదు. ముంపు గ్రామాలలోని నిర్వాసితులంతా కొందరు అద్దె ఇళ్లలో, అద్దె ఇల్లు దొరకని వారు ఇంకొందరు బంధువుల ఇళ్లలో, ఆ బంధువుల వద్ద కూడా అవకాశం లేని వారందరూ చెట్టు కింద, తాత్కాలికంగా వేసుకున్న గుడిసెలలో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో సిపిఎం తొలి నుండి వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు అండగా నిలబడింది. ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితుల సమస్యల పరిష్కారం, ప్యాకేజీ కోసం వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసిత పోరాట సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపట్టింది. మార్కాపురం కలెక్టరేట్ వద్ద సోమవారం నిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ వంట వార్పు కార్యక్రమం చేపట్టింది. ఈ ఆందోళనలో వందలాదిమంది నిర్వాసితులు పాల్గొన్నారు. సిపిఎం మార్కాపురం జిల్లా కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళనలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టరేట్ గేటు సమీపంలో పొయ్యి వెలిగించి వంట-వార్పు మొదలుపెట్టారు. తమకు న్యాయం చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కలెక్టరేట్ దద్దరిల్లేలా నినదించారు. మార్కాపురం సిఐ అల్తాఫ్ హుస్సేన్, మార్కాపురం పట్టణ ఎస్ఐ పి.విశ్వనాథరెడ్డి, మార్కాపురం రూరల్ ఎస్ఐ వి వేమన సివిల్ పోలీసులు, స్పెషల్ పోలీసులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిర్వాసితులపై దురుసుగా వ్యవహరించారు. కలెక్టరేట్ ఎదుట వంటా-వార్పు చేయడానికి వీలు లేదని హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నిర్వాసితులు గర్జించారు. తమ సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు ఇలాంటి ఆందోళనలు కొనసాగుతూనే ఉంటాయని హెచ్చరించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సిపిఎం నేత సోమయ్య ఏ పోలీస్ స్టేషన్లో ఉన్నది ఆచూకీ తెలియ రాలేదు. పోలీసులు సోమయ్యను గంటలకొద్దీ గోప్యంగా ఉంచారు. తర్లపాడు పోలీస్ స్టేషన్ లోసోమయను ఉంచడం జరిగింది. సాయంత్రం 6 గంటల సమయంలో పోలీస్ బందోబస్తుతో మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్కు తీసుకు రావడం జరిగింది. సోమయ్య పై కేసు బనాయించి ఇరువురి హామీల పై విడుదల చేశారు.






# బదిరుల పాఠశాలను సందర్శించిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)** ఒంగోలు భాగ్యనగర్‌లోని బదిరుల ప్రభుత్వ పాఠశాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం పాఠశాల పరిసరాలు, ఆట స్థలం మంత్రి పరిశీలించారు. విభిన్న ప్రతిభావంతుల విద్యార్థుల విద్య, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకాంక్షించారు.

# సిపిఐ నాయకులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సిపిఐ పార్టి నాయకులు సుబ్రహ్మణ్యం

### పార్థివదేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగింత



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 21)** సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, రిటైర్డ్ టీచర్ ఎస్‌టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు బృంగి సుబ్రహ్మణ్యం ఆదివారం సేలంలో మరణించారు. సోమవారం కనిగిరిలో సుబ్రహ్మణ్యం గృహం నందు సిపిఐ పార్టీకి చెందిన నాయకులు సుబ్రహ్మణ్యం పార్థివ దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఐపార్టీ మార్కాపురం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ సామ్యవాద సిద్ధాంతాలను పుచ్చుకొని ఉపాధ్యాయుడుగా విశిష్ట సేవలు అందించి ఎందరో మట్టి మాణిక్యాలను నవ సమాజ నిర్మాతలుగా తీర్చిదిద్ది సాహితీవేత్తగా కమ్యూనిస్టు నాయకుడిగా ఒక నిజాయితీ గల ఉపాధ్యాయుడిగా విప్లవ కళాకారుడిగా సేవలందించి ఎందరికో మార్గదర్శకుడిగా అందరిలో అందరివాడేగా చిరునవ్వుతో సమాధానం చెబుతూ ఈరోజు మా నుంచి దూరమై పరలోకానికి వెళ్ళిపోతున్న సుబ్రహ్మణ్యం శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి పవిత్ర ఆత్మ శాంతి కలగాలని కోరుకుంటున్నా శీ. వీరితో పాటు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రవీంద్రబాబు, సిపిఐ మండల కార్యదర్శి గులాం హుస్సేన్, పామూరు సిపిఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని, భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తపరిచారు. అనంతరం సుబ్రహ్మణ్యం పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించాలని తన కోరికను నెరవేర్చే దానికి సిపిఐ పార్టీ నాయకులు, స్థానిక వైద్యశాల సూపెండెంట్ సురేష్ సలహా మేరకు, మెడికల్ కాలేజీ కి అప్పగింతకు వారి సలహా మేరకు మెడికల్ కాలేజీ అధికారులతో సంప్రదించి సుబ్రహ్మణ్యం పార్థివదేహాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సిపిఐ నాయకులు ఒంగోలు మెడికల్ కాలేజ్ కి అప్పగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అందె నాసరయ్య, సయ్యద్ మౌలాలి, పోతల ప్రభాకర్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, పందిటి మోహన్, పాలపర్తి మస్తాన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్ కళ్యాణ్, రాగిపాటి సూరిబాబు, బాలకోటయ్య, గొర్రెముచ్చు తిరుపాలు, వెలుగొండయ్య, షరీఫ్, అమరుల్లా, పీవీ శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి పంచాయితీలో వైసీపీ నుంచి టీడీపీలోకి 10 కుటుంబాలు వలసలు

పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 21)

మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన 10 వైసీపీ కుటుంబాలు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే నారాయణరెడ్డి స్వగృహంలో జరిగిన ఒక కార్యక్రమంలో మేడిపల్లి బెంజిమన్, మేడిపల్లి ఏసేబు, కాకర్ల రవి, కాకర్ల కాశయ్య, కాకర్ల శేఖర్, శ్రీరామ్, శ్రీనివాసులు పలు కుటుంబాలకు చెందిన వారు టీడీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన విధానం, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తీరు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై టీడీపీలో చేరుతున్నట్లు వారు తెలియజేశారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి కృష్ణా నీళ్లను నల్లమల సాగర్ గుండా ప్రాజెక్టుకు నీరు వదలడం, మార్కాపురంను జిల్లా చేయడం, హార్టికల్చర్ హబ్ గా మార్చడం తదితర పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఈ పశ్చిమ ప్రాంత అభివృద్ధికి శ్రీకారం చుట్టడం లాంటి మంచి కార్యక్రమాలను చేపట్టడం, దీంతో ఎంతో మందికి ఉపాధి కలవడం జరుగుతుందని ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా తీరుస్తారని నమ్మకంతో గొల్లపల్లి పంచాయితీ టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయితీ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సిబ్బందికి మందలింపు

**విధి నిర్వహణలో అశ్రద్ధ వహించిన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశం**



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 21)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలహక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, చల్ల మధుసూదన్‌రావు మార్కాపురంలోని గురుకుల పాఠశాల, కేజీబీవీ స్కూల్స్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా గురుకుల పాఠశాలలో 320 మంది పిల్లలకు గాను 203 మంది పిల్లలు హాజరు అవడం జరిగిందని గుర్తించారు. వంటశాలలో కూరగాయలు పాడవటం గుర్తించిన కమిషన్ సభ్యులు అక్కడ సిబ్బందిని మందలించడం జరిగింది. కాంట్రాక్టర్ దగ్గర కుళ్ళిన కూరగాయలు తీసుకోకుండా రిటన్ చేయాలని అలాగే తాజా కూరగాయలు మాత్రమే తీసుకోవాలని సూచించారు. స్టాక్ రికార్డును తనిఖీ చేసి లోపాలను గుర్తించడం జరిగింది. విధి నిర్వహణలో అశ్రద్ధ వహించిన సిబ్బందికి షోకాజ్ నోటీసు ఇవ్వాలని ట్రైబల్ వెల్ఫేర్ అధికారికి సూచించడం జరిగింది. పిల్లల బాత్రూమ్‌లో వాటర్‌ను శానిటేషన్ సరిగా పనిచేసేలా చేయాలని ఆడపిల్లలకు సానిటరీ ఫ్యాట్సును క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. బాత్రూమ్స్ క్రమం తప్పకుండా శుభ్రంగా ఉంచాలని సూచించారు. పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమని కమిషన్ సభ్యులు సూచించారు. భోజన విరామం తర్వాత స్థానిక ఎన్జీవో సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రభుత్వేతర సంస్థలు కూడా భాగస్వామ్యంతో బాలలకు సత్వర న్యాయం జరగాలని కమిషన్ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామ సుబ్బారావు, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారత అధికారిని పద్మావతి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి దినేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 9వ జాతీయ పోషణ మాసం నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 21)

చిన్నగంజాంలోని సోపిరాల 1 అంగన్వాడీ కేంద్రం వద్ద సోమవారం 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ ఎన్. సుమలత నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లులతో మాట్లాడుతూ 'మన అంగన్వాడీ-మన బాధ్యత' నినాదంతో పిల్లలు, గర్భిణులు, పాలిచ్చే తల్లుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు అంగన్వాడీ కేంద్రం ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎన్. సుమలత సూపర్‌వైజర్ ఎన్. సుమలత,కార్యకర్త,అయా,తల్లులు పాల్గొన్నారు.

# టీచర్ల పై దాడిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి

**వైసీపీ బాధ్యత గల రాజకీయ పార్టీగా వ్యవహరించడం లేదు**

**ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన బుద్ధి రాలేదు**

**శాప్ కార్యాలయం వద్ద వైసీపీ గుండాల దౌర్జన్యాన్ని ఖండించిన ఎమ్మెల్యే ఏలూరి**

**టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఎమ్మెల్యే ఏలూరి**

(షణ్ముఖ వెలుగు, మంగళగిరి, సెప్టెంబర్ 21)



న్యాయం కోసం వచ్చిన ఉపాధ్యాయుల పై రాజకీయ కక్ష సాధింపు రూపంలో దాడికి తెగబడటం వైసీపీ నైజాన్ని మరోసారి బయటపెట్టిందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండిపడ్డారు. శాప్ కార్యాలయం వద్ద తమ న్యాయమైన డిమాండ్లతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయుల పై వైసీపీ శ్రేణులు దౌర్జన్యంగా దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన ఈ ఘటన పై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**రౌడీషీటర్లతో దాడి చేయించారు**

ప్రకాశం, గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు చెందిన రౌడీషీటర్లను సమీకరించి టీచర్ల పై జగన్ దాడి చేయించారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులు తమకు జరుగుతున్న అన్యాయం పై న్యాయం కోరేందుకు వచ్చినప్పుడు వారి పైనే దాడులకు దిగడం వైసీపీ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. బాధ్యతగల రాజకీయ పార్టీగా వ్యవహరించాల్సిన వైసీపీ, కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు.

**11 సీట్లకు పరిమితమైనా బుద్ధి రాలేదు**

గత ఎన్నికల్లో ప్రజలు వైసీపీని కేవలం 11 సీట్లకు పరిమితం చేసినా ఆ పార్టీలో మార్పు రాలేదని ఎమ్మెల్యే ఏలూరి విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో వైసీపీ చెలగాటమాడిందని, డీఎస్సీని అడ్డుకునేందుకు కేసులు, న్యాయపోరాటాలు చేసినా ఫలితం దక్కకపోవడంతో ఇప్పుడు నేరుగా దాడులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్‌కు వస్తున్న మంచి పేరును తట్టుకోలేకనే జగన్ ఇలాంటి కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను, ప్రత్యర్థి పార్టీలను అణచివేసిన ధోరణినే వైసీపీ ఇప్పటికీ కొనసాగిస్తోందని ఆయన ధ్వజమెత్తారు.

**బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలి**

టీచర్ల పై జరిగిన దాడిని ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా పరిగణించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గుండాలపై ఉక్కు పాదం మోపి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసిన పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్)

(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, సెప్టెంబర్ 21)

సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఒంగోలు నగరంలోని బి.ఎన్. టీం, అభిమానుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం, రైల్వే స్టేషన్, చర్చి సెంటర్, లాయర్‌పేట తదితర ప్రాంతాల్లో రోడ్డుపై జీవనం సాగిస్తున్న పేదలు, యాచకులకు ఆహారపు ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పీఎస్ఆర్) హాజరైన తన చేతుల మీదుగా పేదలకు ఆహార ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా పీఎస్ఆర్ మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో రహదారుల అభివృద్ధితో పాటు పేదల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా చెక్కులు అందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న విజయ్ కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, పేదల సేవలో ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొణిజెటి ధనుష్, చీమకుర్తి జనసేన పార్టీ మాజీ టౌన్ ప్రెసిడెంట్ తాతినేని శ్రీరామ్, నాగులుప్పలపాడు మండల జనసేన పార్టీ యువ నాయకులు పల్లపోతు సాయిచరణ్, బి.ఎన్. టీం సభ్యులు గట్టుపల్లి శివ, భీమవరపు పూర్ణచంద్ర, వెంకమ్మశెట్టి ప్రవీణ్, మట్టుపల్లి ఫణి, మట్టుపల్లి అమర్నాథ్, షేక్ ఇమ్రాన్, కొండపి బ్రహ్మం, కొండపి విశ్వనాథ్, షేక్ సాధిక్, తదితరులు పాల్గొన్నారు.







# ప్రొద్దుటూరు అమ్మవారిశాలలో శరన్నవరాత్రి ఉత్సవాలకు వైభవంగా అంకురార్పణ

ఈ ఏడాది దసరా మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు





(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 21)

స్థానిక ఆధ్యాత్మిక నిలయమైన ప్రఖ్యాత ప్రొద్దుటూరు అమ్మవారి శాలలో రాబోయే దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఈరోజు అత్యంత శోభాయమానంగా అంకురార్పణ జరిగింది. మహోత్సవాల ప్రారంభ సూచికగా ఆలయ ప్రాంగణంలో పందిరి పూజ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో బ్రాహ్మణుల వేదమంత్రోచ్ఛారణలు, భక్తుల ఆధ్యాత్మిక జయజయధ్వనాల నడుమ పూజా కార్యక్రమాలు అత్యంత గ్రాండ్‌గా జరిగాయి. అర్చక స్వాములు శాస్త్రోక్తంగా, విశేష భక్తిశ్రద్ధలతో పందిరి పూజాధికాలను పూర్తి చేశారు. ఈ విశేష కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెం కొండు ప్రతాప్, ఉత్సవ కమిటీ కన్వీనర్లు మురికి సుబ్రహ్మణ్యం, బచ్చు పవన్ కుమార్, తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఏడాది దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను భక్తులందరూ మురిసిపోయేలా, ఎంతో వేడుకగా, అత్యంత వైభవంగా నిర్వహించడానికి విశేష సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.





# నీటి సమస్యకు పరిష్కారం చూపండి

**మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డిని కోరిన 5వ వార్డు ప్రజలు**

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 21)

తమ వార్డులో నీటి సమస్య అధికంగా ఉందని, నీటి సమస్యకు పరిష్కారం చూపాలని 5వ వార్డు ప్రజలు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డిని కోరారు. సోమవారం ఆయన 5వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ నిధుల కింద వార్డులో బోరు వేసి నీటి సమస్య తీరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైదుకూరు లో నీటి సమస్య ప్రారంభమైందన్నారు. త్రాగునీటి సమస్య నివారణకు అధికారులు, ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పాలన్నారు. 5వ వార్డు ప్రజలు త్రాగునీటి సమస్యతో బాధపడుతుంటే అధికార పార్టీ నాయకులు గానీ, అధికారులు కానీ ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. సాగు కోసం రైతులకు నీళ్లు ఇవ్వడంలో చంద్రబాబు నాయుడు విఫలమయ్యాడన్నారు. ప్రజలకు త్రాగునీరు ఇవ్వడంలో కూడా కూటమి ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మునిసిపాలిటీ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ద్రోహుల వల్లే మున్సిపల్ ఎన్నికలకు గ్రహణం

## అభివృద్ధిని అడ్డుకోవడానికి తెరచాటు ప్రయత్నాలు
## కుట్రలను ఛేదించి... ఎన్నికలు జరుపుతాం
## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
## అర్బన్ పరిధిలో 152 మందికి గృహనిర్మాణ అనుమతి పత్రాలు పంపిణీ
## కూటమి ప్రభుత్వానికి లబ్ధిదారుల కృతజ్ఞతలు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 21)

వైసీపీ ద్రోహులైన కొందరు, తెరచాటు కుట్రలతో కేసులు వేసి మున్సిపల్ ఎన్నికలు జరగకుండా ఇంత కాలం చేశారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. దాని వల్ల ప్రతి ఏటా మున్సిపాల్టీకి రావాల్సిన రూ.5 కోట్లు నిధులు ఆగిపోయాయని, అభివృద్ధిని అడ్డుకోవాలన్న లక్ష్యం వారిదేనన్నారు. వారి కుట్రలను ఛేదించి మున్సిపల్ ఎన్నికలు జరిపే బాధ్యత తనది అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2 పథకం ద్వారా కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో సొంత స్థలాలు కలిగిన 152 మందికి ఇళ్ళు నిర్మించుకునేందుకు అనుమతి రాగా వారందరికీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం అనుమతి పత్రాలు అందజేశారు. గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో కందుకూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సంబంధిత శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పి శ్రీనివాస ప్రసాద్ సహా పలువురు అధికారులు, టిడిపి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన మహిళలు తమ కుటుంబాలతో సహా వచ్చి ఎమ్మెల్యే నాగేశ్వరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయా కుటుంబాల ఆనందోత్సాహాల మధ్య, పండుగ వాతావరణంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి లబ్ధిదారులకు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైసిపి నేతలు వేలకోట్లు దోచుకుని, పట్టణాలకు దూరంగా జగనన్న కాలనీలు ఏర్పాటుచేశారు. కందుకూరు పరిధిలోని విక్కిరాలపేట రోడ్డులో కాలనీ, చిల్లచెట్ల వనంగా మారింది. సొంత స్థలాలు ఉన్నవారికి ఇళ్ళు కట్టుకునే అవకాశం జగన్ ప్రభుత్వం ఇవ్వలేదు. ట్రాక్టర్ ఇసుకకు 5 వేలు చెల్లించాల్సి వచ్చిందని ఎమ్మెల్యే విమర్శించారు. పేదల సొంతింటికల నిజం చేయాలన్నదే చంద్రబాబు నాయుడు ఆలోచన అన్నారు. కందుకూరు అర్బన్ పరిధిలో మొదటి విడతగా 417 మందికి, రెండవ విడతలో ప్రస్తుతం 152 మందికి ఇళ్లు కట్టుకునేందుకు శాంక్షన్ వచ్చింది. గత ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి 1.80 లక్షల మాత్రమే కేటాయించింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష, కేంద్ర ప్రభుత్వం ఒకటిన్నర లక్ష కలిపి మొత్తం 2.5 లక్షలు అందుతాయి. మండలాల పరిధిలో 2.89 లక్షలు ఇస్తారు. ప్రస్తుతం ఇసుక ఉచితంగా అందుతోంది. ఈ నేపథ్యంలో ప్రతిఒక్కరూ చక్కగా సొంతిల్లు నిర్మించుకొని ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను అని నాగేశ్వరరావు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 50 కోట్లతో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, రోడ్ల వెడల్పు కార్యక్రమం వేగంగా జరుగుతోంది. 50 ఏళ్ల క్రితం ఇటుకలతో కట్టిన డ్రైనేజీల స్థానంలో, కాంక్రీట్ కాలువలు నిర్మించేందుకు 25 కోట్లు రాబోతున్నాయి. కందుకూరు అభివృద్ధికి మంచి మనసుతో సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు అని నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ మాధవరావు, డిఈ నారాయణరెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, క్లస్టర్ ఇంచార్జ్ వడ్డేళ్ల రవిచంద్ర, హౌసింగ్ అర్బన్ ఏఈ షేక్ గౌస్ బాషా, మండలాల ఏఈలు, పాల్గొన్నారు.

# గ్రామాలకు కలుషిత నీరు సరఫరా కాకుండా గుండ్లకమ్మలోకి మంచి నీటిని విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 21)

గుండ్లకమ్మ నదిలో నీటి మట్టం తగ్గిపోవడంతో గ్రామాలకు కలుషిత నీరు సరఫరా అవుతోందని, తక్షణమే గుండ్లకమ్మ రిజర్వాయర్ నుంచి నదిలోకి మంచి నీటిని విడుదల చేయాలని కోరుతూ నాగులుప్పలపాడు మండల గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంత వాసులు ప్రకాశం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ పి. రాజాబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. నాగులుప్పలపాడు మండలంలోని పలు గ్రామాలకు గుండ్లకమ్మ నదిపై ఏర్పాటు చేసిన మంచి నీటి పథకాల ద్వారా తాగునీరు సరఫరా అవుతోందని వారు కలెక్టర్‌కు వివరించారు. అయితే గత కొద్ది రోజులుగా నదిలో నీటి మట్టం తగ్గిపోవడంతో తాగునీటి పథకాలకు సరిపడా నీరు అందడం లేదన్నారు. దీంతో నది నుంచి కలుషితమైన నీరు గ్రామాలకు సరఫరా అవుతోందని, దీనివల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా గుండ్లకమ్మ రిజర్వాయర్ నుంచి నదిలోకి నీటిని విడుదల చేసి, తాగునీటి పథకాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పై స్పందించిన కలెక్టర్ పి. రాజాబాబు వెంటనే సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జుజ్జూరి జయంతి బాబు, రావెళ్ల వెంకటరావు, చెరుకూరి వాసు, కె క్రిష్ట, బాపట్ల సాయి, మల్లవరపు శ్రీను, తదితరులు ఉన్నారు.

# రూ.76 వేలకు గణనాథుడి లడ్డూ పాట కైవసం చేసుకున్న షేక్ నాగరాజు కుటుంబం



(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, సెప్టంబర్ 21)

నాగులుప్పలపాడు గ్రామంలోని బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 20వ వార్షిక గణనాథుని ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ఆఖరి రోజున నిర్వహించిన గణనాథుడి లడ్డూ పాట (వేలం) ఉత్సాహభరితంగా సాగింది. ఈ వేలంలో రూ.76 వేలకు లడ్డూను షేక్ మీరా సాహెబ్, లాలమ్మ దంపతుల కుమారుడు షేక్ నాగరాజు, రంజాన్ బీ, నాజియా కుటుంబ సభ్యులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బాల గణేష్ యూత్ కమిటీ సభ్యులు లడ్డూను దక్కించుకున్న కుటుంబ సభ్యులను అభినందించారు. గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన గ్రామస్తులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై నిర్లక్ష్యం వీడండి

## జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశం
## క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా అర్జీదారులకు పూర్తి సంతృప్తికరమైన న్యాయం జరగాలి
## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 257 అర్జీల స్వీకరణ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టంబర్ 21)

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు ప్రత్యేక చొరవతో, అత్యంత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాలు, క్షేత్రస్థాయిలో పరిష్కరించదగిన సమస్యలను అధికారులు నేరుగా పరిశీలించి, అర్జీదారుల సమక్షంలోనే పారదర్శకంగా పరిష్కరించాలని పేర్కొన్నారు. ఒకే సమస్యపై ప్రజలు పదేపదే కలెక్టరేట్ చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదని, రీ ఓపెన్ అర్జీలు రాకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను సరిచూసుకొని వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. స్వీకరించిన అర్జీల్లో సింహభాగం రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నందున, రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా స్పందించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. ప్రజల సంతృప్తే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై మొత్తం 257 అర్జీలు నమోదయ్యాయి. వీటిలో రెవెన్యూ సంబంధిత అర్జీలు 182, ఇతర శాఖల సంబంధిత అర్జీలు 75 వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, డిఆర్ఓ వెంకటశివరామిరెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తౌషిక్, మౌలాబీల మరణానికి కారణమైన సింగరాయకొండ శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ యాజమాన్యంను అరెస్టు చేయాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 21)

ఒంగోలు కలెక్టరేట్ వద్ద ముస్లిం, దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మెగా ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా అనంతరం కలెక్టర్‌కి ప్రజాసంఘాల ప్రతినిధులు మెమోరాండం సమర్పించారు. విసికే పార్టీ జిల్లా అధ్యక్షులు మిడసల ఆదినారాయణ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య గతంలో స్కూల్ యాజమాన్యానికి నేర చరిత్ర ఉందని 2008లో సింగరాయకొండ ఆవులవారిపాలెంకు చెందిన విద్యార్థిని 8వ తరగతి చదువుతున్న మాధవి మృతి చెందిందని, ఈ నేపథ్యంలోనే విద్యార్థి తౌషిక్ మృతి చెందాడని స్థానిక పోలీసులు, అధికారులు స్కూలు యాజమాన్యం చరిత్ర తెలిసికూడా తెలియనట్టు యాజమాన్య ప్రలోభాలకులోనై తౌషిక్ ఆత్మహత్య చేసుకుని మరణించినట్లు ఎఫ్ఐఆర్‌లో అనుమానస్పద మృతిగా పేర్కొన్నారు. తూతూ మంత్రంగా దర్యాప్తు చేసి చేతులు దులుపుకోవడం జరిగింది. తౌషిక్ తల్లిదండ్రుల అనుమానానికి మరింత బలం చేకూర్చిందని, సిఐ, యస్ఐ, ప్రకాశం జిల్లా డీఈఓ రేణుకలు ఆమెని మానసికంగా ఇబ్బంది పెట్టడం, ఆమె మీద కేసులు బనాయిస్తామని భయభ్రాంతులకు గురి చేశారు. అవి అన్ని వెరసి తన బిడ్డ తౌశిక్ ప్రాణాలు కోల్పోయిన చోటే తాను ప్రాణ త్యాగానికి ఒడిగట్టిందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సైదా మాట్లాడుతూ తౌషిక్, మౌలాబీల మరణాల పైన సీబీసీఐడీ ఎంక్వయిరీ చేయాలని అన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆర్ మోహన్ మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం అరెస్ట్ చేసే అంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని అన్నారు. తర్వాత ఎంఆర్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర మాదిగ మాట్లాడుతూ తౌశిక్ మౌలాబీల మరణాల పై జరిగే ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మారుస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ మద్దిరాల మాధవరావు, కేఎన్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు జార్జి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్, పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్ రాజశేఖర్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ కుమార్ ధర్మ, సిపిఎం జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసులు, జై భీమ్‌రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు కందిపాటి కృష్ణ, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి టి ప్రభాకర్, దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి సుదర్శన్, లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ చంద్రశేఖర్, ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్‌కె సుల్తాన్, పటేల్, నవ్యాంధ్రప్రదేశ్ ముస్లిం మైనారిటీ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు మహబూబ్ బాషా, ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు ఎస్‌కె ఖాదర్ వలి, తౌశిక్ తండ్రి మహమ్మద్ అలీ, వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.




# ముఠా కూలీలకు డ్రస్సులు అందించిన టిడిపి నాయకుడు కోమట్ల వెంకటరామిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 21)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఆదేశాల మేరకు (వినాయక చవితి సందర్భంగా) అలగాయపాలెం చనక్కాయలు కాటా వేసే ముఠా మనుషులకు అలగాయపాలెం టిడిపి నాయకుడు (కో క్లస్టర్) కోమట్ల వెంకట్రామిరెడ్డి డ్రస్సులు అందజేశారు.




## మన అంగన్‌వాడీ మన బాధ్యత





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 21)**

"మన అంగన్వాడి-మన బాధ్యత" అనే ప్రధాన ఇతివృత్తంతో జరిగే 9వ జాతీయ పోషణ మాసోత్సవం 2026 కార్యక్రమం నల్లారెడ్డిపల్లి అంగనవాడి కేంద్రం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం వి ఎస్. పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిశోర్ బాలికలు, పిల్లలలో పౌష్టికాహార లోపాన్ని నివారించడం మరియు అంగనవాడి కేంద్రాలను బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. కేంద్రంలో ఆహార పదార్థాలను ప్రదర్శించి, ఆహార వైవిద్యం, ప్రోటీన్ ప్రాముఖ్యత ,అంగన్వాడీ కేంద్రంలో స్థానికంగా లభించే చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, కాలానుగుణ కూరగాయలతో తయారుచేసిన శుభ్రమైన వేడి భోజనం గురించి, మునగాకు పొడి వినియోగం గురించి, అంగనవాడి నిర్వహణ కమిటీలు, బాధ్యతలు గురించి, పోషణ, తొలిబాల్య వికాసం మొదటి 1000 రోజులు గురించి,మారిన ఫుడ్ మెనూ, ఇంటికి తీసుకెళ్లే రేషన్ మెనూ చార్టులతో వివరణ గురించి, ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం గురించి అవగాహన కలిగించిరి. తదుపరి పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించిరి. అనంతరం గ్రామంలో పోషక పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త బి శిరీష, సహాయకురాలు కె నారాయణమ్మ, గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, కిశోర్ బాలికలు, పెద్దలు, ఏఎంసీ సభ్యులు, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 21)**

ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీ సుధారాణి అధ్యక్షతనలో తెలుగు విభాగం అధ్వర్యంలో గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు అధ్యాపకుడు వై. సుధాకర బాబు మాట్లాడుతూ కందుకూరి సాంఘీక విప్లవాన్ని, గిడుగు భాషా విప్లవాన్ని తనలో సమన్వయించుకొని సరికొత్త సాహిత్య విప్లవాన్ని సృష్టించిన సాహితీ వేత్త, సామాజిక రుగ్మతలపై వెలుగు జాడలు ప్రసరింపజేసిన నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు గారని, వారి జీవిత విశేషాలను, తెలుగు సాహిత్యంలో గురజాడ వైశిష్ట్యాన్ని గురించి తెలిపారు. వారి రచనల గురించి వివరించి వాటిలో కన్యాశుల్క నాటక వైశిష్ట్యాన్ని, దేశభక్తి గేయంలో గల వసుధైక కుటుంబ భావనను వివరించారు. ఈ సందర్భంగా తెలుగు కవుల ఛాయా చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అనుమతి రద్దు చేశామని రెండుసార్లు ప్రకటించారు

**కోచింగ్ యాజమాన్యంతో కుమ్మక్కై తాళాలు వేయని ప్రకాశం జిల్లా డీఈవో**
**కాలయాపనతో కలెక్టర్**
**కోచింగ్ సెంటర్ రద్దు నిర్ణయాన్ని సస్పెండ్ చేసిన హైకోర్టు**
**తౌశిక్, మౌలాబి చావుల పై విద్యాశాఖ మంత్రి లోకేష్ స్పందించాలి**
**హోంమంత్రి రమణారెడ్డి ముఠాను అరెస్టు చేయించాలి**
**దళిత నేత నీలం డిమాండ్**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 21)**

తౌశిక్ చనిపోయినప్పుడు ఒకసారి తల్లి మౌలాబి బల్వన్ మరణం చెందినప్పుడు మరోసారి రెండుసార్లు సింగరాయకొండ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ ను రద్దు చేశామని పత్రిక ముఖంగా ప్రకటించి రమణారెడ్డి ముఠాతో కుమ్మక్కై తాళాలు వేయలేదు అన్నారు. తాళాలు వెయ్యక పోవడంతో హైకోర్టు సోమవారం మధ్యాహ్నం ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆర్డర్ ను సస్పెండ్ చేసిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు జిల్లా అధికార యంత్రాంగం అలసత్వం పై ధ్వజమెత్తారు.సోమవారం ఎస్సీ ఎస్టీ గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ రాజాబాబును కలసి ప్రత్యేకంగా తౌశిక్, మౌలాభి మరణాలపై అధికారుల అలసత్వం పై ప్రశ్నించారు. కనిగిరిలో అనుమతి తీసుకుని సింగరాయకొండలో రమణారెడ్డి చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ ను నిర్వహించటం చట్ట విరుద్ధమన్నారు. ఆ సెంటర్లోనే కనిగిరి కి చెందిన తౌశిక్ అక్కడ జరిగే అసంఘిక కార్య క్రమాలను సూసినందునే తోషిక్ ను రమణారెడ్డి కొడుకు మరొక వ్యక్తి చంపి ఉరేసారని తల్లిదండ్రులు ఆరోపించారన్నారు. జిల్లా కలెక్టర్‌గా తౌశిక్ మరణం పై నియమించిన కమిటీలో కమిటీ తరపున డీఈఓ రేణుక చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌ను మొదటిసారి అనుమతి రద్దు చేస్తున్నామని ప్రకటించారన్నారు. ఆరు నెలలైనా చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ యధావిధిగా మాగుంట రాజకీయ ఒత్తిడితో కొనసాగిందన్నారు. అలాగే అప్పుడు సింగరాయకొండ ఎస్ఐ మహేంద్ర సిఐ హజరత్ లను జిల్లా ఎస్పీ బదిలీ చేశాడని, తౌశిక్ మరణం పై హైకోర్టు ఆదేశాల మేరకు నెల్లూరు ఏఎస్పి సౌజన్య 7 నెలల నుంచి విచారణ జరిపిందే గాని తెలుగుదేశం నాయకుల ఆదేశాలకు లోబడి చైతన్య నవోదయ



యాజమాన్య రమణారెడ్డి ముఠాను అరెస్టు చేయలేదన్నారు. మరలా తనకు న్యాయం జరగకపోవడంతో తౌశిక్ తల్లి మౌలాభి మరలా సింగరాయకొండ పోలీస్ స్టేషన్ ముందు దీక్షలో కూర్చుని రాయి కొండ సీఐ ఎస్ఐ డిఈఓ రేణుకలు అవమానించి బెదిరించి అక్రమ కేసులు బనాయిస్తామని హెచ్చరించటంతో కూటమి ప్రభుత్వంలో తనకు న్యాయం జరగదని బిడ్డ మరణించిన చోటనే గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకుందన్నారు. మరలా మొక్కుబడిగా కలెక్టర్ ఆదేశాల మేరకు చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ పర్మిషన్‌ను రద్దు చేస్తున్నట్టు డీఈఓ రేణుక ప్రకటించింది గాని నేటి వరకు ఆ కోచింగ్ సెంటర్ కు తాళాలు వేయలేదు, మూసి వేయలేదు. జిల్లా యంత్రాంగం తరపున మైనార్టీ కార్పొరేషన్ తరపున కానీ రెవిన్యూ తరపున గాని ఒక్క అధికారి కూడా మౌలాబీ కుటుంబాన్ని పరామర్శించలేదన్నారు. మౌలాబి తన భర్త్యాన్మరణానికి కారకులైన వారి పేర్లు చెప్పి సూసైడ్ లెటర్, వీడియో విడుదల చేసినప్పటికీ ఘనత వహించిన సింగరాయకొండ అధికార పార్టీ సిఐ సెక్షన్ మార్చలేదన్నారు. మౌలాభి శవం కనిగిరిలో రోడ్డుమీద పెట్టిన తరువాత తప్పని సరి పరిస్థితుల్లో సెక్షన్ మార్చారన్నారు. భర్త్యాన్మరణం సెక్షన్ 108గా మార్చారన్నారు.తోశిక్,మౌలాబి సావుకు కారణమైన చైతన్య నవోదయ రమణారెడ్డి ముఠాను అరెస్టు చేయించాలని మహిళా హోం మంత్రి అనితను డిమాండ్ చేశారు. గొళ్ళెం వేసితిని, తాళం మరిచితిని అన్నట్టు కోచింగ్ సెంటర్ రమణారెడ్డి ముఠాతో కుమ్మక్కైన డీఈఓ రేణుకను సస్పెండ్ చేయాలని విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను కూడా డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన వినాయక విగ్రహాల వద్ద డిజె సిస్టమ్‌ను తమ శాఖ కాకపోయినా ఆదేశాలిప్పించిన రెడ్ బుక్ రాజ్యాంగ సృష్టికర్త లోకేష్ తన శాఖలోని ప్రైవేట్ కోచింగ్ సెంటర్లో జరుగుతున్న అక్రమాలు అధికారుల అలసత్వం మైనారిటీల సాగులపై స్పందించి సింగరాయకొండ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ ను సందర్శించాలన్నారు. ఈరోజు మధ్యాహ్నం హైకోర్టులో నవోదయ కోచింగ్ సెంటర్ రద్దు చేయాలన్న జిల్లా కలెక్టర్ నిర్ణయాన్ని హైకోర్టు సస్పెండ్ చేసి ఈ నెల 28 కు వాయిదా వేసింది అని నీలం నాగేంద్రావు తెలిపారు. జిల్లా కలెక్టర్‌ను కలసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, నీలం మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పత్రా బంగారం, తదితరులు ఉన్నారు.

# ప్రజావేదికలో 46 అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 21)**

ఒంగోలు నగరంలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన 46 అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. ప్రజలు వెల్లడించిన ప్రతి సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో వెంటనే చర్చించారు. ప్రజా సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకుని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.





# ఒప్పంద ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 21)**



ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ నాయకులు శివకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో సేవలందిస్తున్న స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ఇతర కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నల్ల దుస్తులు ధరించి శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల ప్రాణాలను కాపాడే వైద్య ఆరోగ్యశాఖలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తూ, అత్యవసర పరిస్థితుల్లోనూ, పండుగలు, సెలవులు అనే తేడా లేకుండా ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ సర్వీస్‌ను ప్రభుత్వం గుర్తించి రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతున్నరు.

అదేవిధంగా, గతంలో అమలులో ఉన్న 100% గ్రాస్ జీతాన్ని తిరిగి అమలు చేసి, అర్హత కలిగిన కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ సమానంగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ఉద్యోగినులు తమ బాధను, ఆవేదనను తెలియజేస్తూ "మా సేవలను గుర్తించండి-మా ఉద్యోగాలను క్రమబద్ధీకరించండి...100% జీతాన్ని పునరుద్ధరించండి" అంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. "ఆడపడుచులుగా కొంగు చాచి అడుగుతున్నాం...మా సేవలకు విలువ ఇవ్వండి. మా కుటుంబాలకు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి" అని మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. నల్ల దుస్తులు ధరించడం ద్వారా తమ నిరసనను తెలియజేసినప్పటికీ, ఈ కార్యక్రమం పూర్తిగా శాంతియుతంగా, రోగుల వైద్య సేవలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భోజన విరామ సమయంలో నిర్వహించామని జేఏసి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, ఎన్నో సంవత్సరాలుగా వైద్య ఆరోగ్యశాఖ లొ ప్రజలకు వైద్యం అందిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవలను గుర్తించి రెగ్యులర్ చేయాలని ఆలోపు 100% జీతం అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. "ప్రజల ఆరోగ్యం కోసం మా సేవలు కొనసాగుతూనే ఉంటాయి. అదే సమయంలో మా కుటుంబాల భవిష్యత్తు, భద్రత కోసం మా న్యాయమైన హక్కుల సాధనకు ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా పోరాడుతాం" అని కాంట్రాక్ట్ ఉద్యోగులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఏవి శివకృష్ణ తిరుపతయ్య విజయభాస్కర్ రెడ్డి శోభారాణి కోటేశ్వరరావు రవి శేఖర్‌రెడ్డి అనూష ఇతర కాంట్రాక్టు ఉద్యోగులు నీరసనలో పాల్గొన్నారు.

## కనిగిరి మున్సిపాలిటీలో తుది ఓటర్ల జాబితా విడుదల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 21)
కనిగిరి పురపాలక సంఘంలోని 1 నుంచి 32 వార్డులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, మహిళా, బిసి ఓటర్ల తుది జాబితాను సోమవారం ఫారం 6లో ప్రచురించినట్లు మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ తెలిపారు. సోమవారం పురపాలక సంఘం కార్యాలయంలో ఓటర్ల తుది జాబితా ప్రచురించారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీధర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 14న ఫారం 1లో ముసాయిదా జాబితా ప్రచురించి, సెప్టెంబర్ 17 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. నిర్ణీత గడువులో ఎలాంటి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు అందకపోవడంతో తుది జాబితాను కనిగిరి ఆర్డీఓ, తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ పూర్ణిమ, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మునిసిపల్ సిబ్బంది సాయి కృష్ణ, చెన్నకేశవ, సచివాలయం ప్లానింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు హెచ్‌ఏఎం ప్రాజెక్ట్ శిలాఫలకం ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టంబర్ 21)



పట్టణ మరియు స్థానిక సంస్థల పరిధిలో మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించడమే లక్ష్యంగా, హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కందుకూరు మున్సిపాలిటీ కూడా ఇందులో చోటు కల్పించారు. ప్రాజెక్టు పనులకు సంబంధించి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం శిలాఫలకాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం జనార్ధన స్వామి దేవాలయం ఎదురు కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును కుప్పంలో ప్రారంభిస్తుండగా ఆ కార్యక్రమాన్ని లైవ్‌లో వీక్షిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులో మొదటి విడత పనుల కోసం రూ.5,500 కోట్లు కేటాయించారు. పట్టణ, స్థానిక సంస్థల పరిధిలో రోడ్లు, సెంట్రల్ మీడియన్లు, వీధి దీపాలు, పార్కులు, ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, పలువర్గాల నాయకులు హాజరై జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది.

## పునరావాస కాలనీలో నూతన చర్చి నిర్మాణానికి వైభవంగా శంకుస్థాపన

నూతన ప్రార్థనాలయం
గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మికత, ఐక్యత పెంపొందించాలి
అన్ని వర్గాల సంక్షేమానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టంబర్ 21)
మార్కాపురం మండలం గోగులదిన్నె వద్ద సుంకేసుల గ్రామస్థుల కోసం కేటాయించిన పునరావాస లేఔట్‌లో నూతనంగా నిర్మించనున్న క్రైస్తవ ప్రార్థనా మందిరం (చర్చి) శంకుస్థాపన కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరై, వివిధ మత పెద్దలతో కలిసి నూతన చర్చి నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత మాట్లాడుతూ, గ్రామాల్లో నిర్మించే ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రజలలో నైతిక విలువలను, సోదరభావాన్ని, శాంతియుత వాతావరణాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులైన సుంకేసుల ప్రజలకు గోగులదిన్నె లేఔట్‌లో నిర్మించిన నూతన కాలనీలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు పరిపాలనా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

# రైతు భూమికి రక్షణ.. హక్కుకు భరోసా

రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు
రాజముద్ర పాస్ పుస్తకాలు పంపిణీ
గత ప్రభుత్వ వ్యక్తిగత ప్రచారానికి స్వస్తి చెప్పి, రికార్డులకు పారదర్శకత
ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుతో రైతులకు పూర్తి రక్షణ
వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు








(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, సెప్టంబర్ 21)
రైతు చేతిలోని భూమి కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది ఆ కుటుంబానికి భరోసా, భవిష్యత్‌కు బలమైన ఆధారమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. "మీ భూమి-మీ హక్కు" అనే ప్రధాన లక్ష్యంతో ప్రజల భూములకు పూర్తి రక్షణ కల్పించడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సోమవారం నూజెండ్ల మండలం తలార్లపల్లె గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన సవరణలు చేసి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామని తెలిపారు.

**వ్యక్తిగత ప్రచారానికి స్వస్తి.. భూమి ఎవరి సొంతం కాదు :** గత జగన్ ప్రభుత్వంలో పట్టాదారు పాస్ పుస్తకాలు, ప్రభుత్వ పథకాల పత్రాలు, సామగ్రిపై అప్పటి ముఖ్యమంత్రి ఫొటోలు ముద్రించి వ్యక్తిగత ప్రచారం చేసుకున్నారని జీవీ విమర్శించారు. రైతు భూమి రైతుదేనని, అది ఏ ముఖ్యమంత్రి వ్యక్తిగత ఆస్తి కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు మారుతుంటారని.. కానీ భూ రికార్డులు శాశ్వతంగా ఉంటాయని పేర్కొన్నారు. అందుకే వ్యక్తిగత ఫొటోలను పక్కనపెట్టి ప్రభుత్వ రాజముద్రకే ప్రాధాన్యతనిచ్చామని చెప్పారు.

**ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుతో రైతులకు భరోసా :** గత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ చట్టం వల్ల రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని గుర్తుచేశారు. ఇచ్చిన హామీ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. భూమి హక్కులపై ఎలాంటి అనిశ్చితి లేకుండా, పారదర్శక రికార్డులు, ఖచ్చితమైన సర్వేలతో రైతులకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.

**తలార్లపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ ఆకస్మిక తనిఖీ :** పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ముగిసిన అనంతరం, తలార్లపల్లి గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌ను చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి వైద్య సేవలు, పరిశుభ్రతను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మందుల నిల్వలు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించడమే కాకుండా.. మండలంలో ఈ హెల్త్ క్లినిక్ ఏ ర్యాంకులో ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ.. వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు, ప్రజలకు జవాబుదారీతనంతో సేవలు అందించాలని, మెరుగైన వైద్యం అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి

ఎన్నికల వాగ్దానాలకే పరిమితం చేయొద్దు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 21)
ఒంగోలు నగరంలోని అర్హులైన 20,800 మంది పేదలకు ఒక్కొక్కరికి రెండు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేసింది. 2018లో ప్రారంభించిన టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు వెంటనే అందించాలని కోరింది. సిపిఎం ఒంగోలు నగర పార్టీ జనరల్‌బాడీ సమావేశం సోమవారం సుందరయ్య భవన్‌లో నగర కార్యదర్శివర్గ సభ్యులు తంబి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ ఒంగోలు కార్పొరేషన్ గా ఏర్పడి 12 ఏళ్లు గడిచినా పేదల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వం వెంగముక్కలపాలెం-అగ్రహారం ప్రాంతంలో భూముల కొనుగోలుకు సుమారు రూ.250 కోట్లు ఖర్చు చేసినా, అర్హులకు పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిరోజూ రక్షిత మంచినీరు ఇస్తామని హామీ ఇచ్చినా మూడు రోజులకు ఒకసారి కూడా సక్రమంగా సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. అమృత్ 2 పథకం నిధులతో అదనపు పైప్ లైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, సమ్మర్ స్టోరేజీలు నిర్మిస్తామని చెప్పినా పనులు ముందుకు సాగలేదన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నా కాలనీల దాహార్తి తీరడం లేదన్నారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తిచేయకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, బ్యాంకు రుణాలు చెల్లించలేక ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. నగరంలో డ్రైనేజీ, ముంపు, ట్రాఫిక్, పార్కులు, రోడ్లు, దళితవాడల మౌలిక వసతులు, స్మశానవాటికల అభివృద్ధిపై పాలకులు దృష్టి పెట్టాలని కోరారు. ఆస్తిపన్ను భారాన్ని తగ్గించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేసి పరిపాలనను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. నగర సమస్యల పై సమగ్ర ప్రణాళిక రూపొందించి పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని సిపిఎం నాయకులు హెచ్చరించారు. సమావేశంలో జి రమేష్, ఎన్ వీరాస్వామి, జి శ్రీనివాసులు, బివి రావు, ఆదిలక్ష్మి, దార వెంకటేశ్వర్లు, ఎస్‌డి హుస్సేన్, టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.






## అనుమతులు లేకుండా అక్రమ లే అవుట్లు వేసి అధిక ధరలకు అమ్ముతున్నారు

మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టంబర్ 21)
ప్రకాశం జిల్లా చీరాల ప్రాంతంలో అక్రమ రియల్ ఎస్టేట్ దందా జోరుగా సాగుతోందని, డీటీసీపీ, ఓడా నిబంధనలను తుంగలో తొక్కి సుమారు 1200 ఎకరాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్లు వేశారని, దీని పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒంగోలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ప్రకాశం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చీరాల తీర ప్రాంతంలో భూముల ధరలు ఆకాశాన్ని తాకుతుండటంతో, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమాలకు తెరతీశారని, నిబంధనల ప్రకారం లేఅవుట్ వేసేటప్పుడు కచ్చితంగా 10 శాతం స్థలాన్ని ఓపెన్ స్పేస్ కింద స్థానిక పంచాయతీ లేదా మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేయాలి అని, మరో 30 శాతం రోడ్లకు, 5 శాతం ఇతర మౌలిక సదుపాయాలకు వదిలిపెట్టాలి కానీ ఇవేవీ పాటించకుండా, అధికారుల కళ్లుగప్పి మొత్తం భూమిని ప్లాట్లుగా అమ్మేస్తున్నార అని ఆరోపించారు. ఈ అక్రమ లేఅవుట్ల వల్ల అటు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడటమే కాకుండా స్థలాలు కొనుక్కున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలు భవిష్యత్తులో రోడ్లు, డ్రైనేజీ, కరెంట్ లాంటి కనీస సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని ఆమంచి ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం కాగితాలకే పరిమితమైన ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నిర్లక్ష్యం, అలాగే స్థానిక అధికారుల అవినీతి వల్లే ఈ అక్రమాలు జరుగుతున్నాయని ఆమంచి కృష్ణ మోహన్ ఆరోపించారు. తక్షణమే రెవెన్యూ, పంచాయతీ, ఓడా అధికారులతో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయించాలని, అలాగే అనుమతులు లేని అక్రమ లేఅవుట్లలో ప్లాట్ల రిజిస్ట్రేషన్లను వెంటనే నిలిపివేయాలని ఆమంచి కలెక్టర్ ను డిమాండ్ చేశారు.

## సీఎం సహాయనిధి పేదల పాలిటి వరం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 21)
సీఎం సహాయనిధి పేదల పాలిటి వరమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద 32 మందికి సీఎం సహాయనిధి చెక్కులు, 17 మందికి ఎల్వోసీలు వెరిసి మొత్తంగా 49 మంది లబ్ధిదారులకు రూ.55.50 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి చెక్కులు పొందిన వారిలో పువ్వాడ వెంకట సుబ్బారావు రూ.2,05,452, షేక్ మహమ్మద్ అజ్లాన్ రూ.35,917, మల్లాపురం సరళ రూ.2,29,303, కోరంగి ఈశ్వరమ్మ రూ.1,57,215, సురా సోమిరెడ్డికి రూ.1,59,239, జగన్నాథం రంగయ్య కి రూ.1,15,585, గానుగపెంట అశ్విని కి రూ.1,00,000, బత్తుల బాలమ్మ కి రూ.23,920, అడక రాజమ్మ కి రూ.46,112, వెన్న మల్లికార్జున్‌రెడ్డి కి రూ.57,266, పోటు వెలుగొండయ్య కి రూ.1,12,506, గాలి లక్ష్మీదేవి కి రూ.28,400, కామిరెడ్డి రమణారెడ్డి కి రూ.35,000 , నంద్యాల నరసింహారావు కి రూ.48,419, జూటూరు వెంకట లావణ్య కి రూ.25,574, మొగిలిపాలెం కోటేశ్వరం కి రూ.1,21,427, కుందూరు చిన్న పోలిరెడ్డి కి రూ.25,000, షేక్ దూదేకుల శ్రీను కి రూ.1,21,401, దుమ్మే శ్రీనివాస్ కి రూ.42,878, సామంతపూడి లలిత కుమార్ కి రూ.1,19,647, బైరెడ్డి రామిరెడ్డి కి రూ.93,819, గుంజే ఆంజనేయులు కి 76,311, తోకల రమణమ్మ కి రూ.25,166, రొక్కం నాగాంజలి కి రూ.61,572, షేక్ ఖాసిం సైదా కి రూ.27,900, జవ్వాజి అన్నపూర్ణమ్మ కి రూ.90,000, పేరం ఆదిలక్ష్మమ్మ కి రూ.74,248, తంగిరాల జ్యోతి కి రూ.18,460, షేక్ మహమ్మద్ ఇర్ఫాన్ కి రూ.56,191, ముని రామయ్య కి రూ.42,324, ఏరువా పిచ్చమ్మ కి రూ.25,000, కడియాల వెంకటేశ్వర్లు కి రూ.25,166 ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలపాలిట వరమని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## సాహిత్యం పై పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన చంద్రశేఖరరెడ్డికి ఘన సత్కారం





**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 21)**

మండలంలోని చెన్నారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పని చే స్తూ ఇటీవల త్రిపురాంతక క్షేత్ర సాహిత్యం పై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందిన వి చంద్రశేఖరరెడ్డి కి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం బాలరాజు, సహచర ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో సోమవారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి చంద్రశేఖర్‌రెడ్డి పరిశోధనకు మార్గదర్శకుడైన జిల్లా కేంద్రమైన మార్కాపురం సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే మధుసూదన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కె మధుసూదన్ మాట్లాడుతూ త్రిపురాంతక క్షేత్రం వేదాల్లో గొప్పగా చెప్పుకోదగిన పవిత్ర క్షేత్రమని, ఆయన స్వస్థలమైన త్రిపురాంతకం పై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించడం అభినందనీయమన్నారు. అనంతరం రిటైర్డ్ వయోజన విద్యా డైరెక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ఆలయాలు, చారిత్రక ప్రదేశాల పై పరిశోధనలు చేసి ఆ పుణ్యక్షేత్రానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖర్‌రెడ్డి, తర్లుపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డిసిఈబి సెక్రటరీ ముత్తోజ్, సుధాకర్, రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు టి వి రంగారెడ్డి, పండితపరిషత్, రాష్ట్ర అధ్యక్షులు ఎం రవిచంద్రరెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ వి వీరారెడ్డి, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది, బంధు మిత్రులు పాల్గొని ప్రసంగించి అనంతరం సన్మాన గ్రహీత అయిన డాక్టరేట్ పొందిన చంద్రశేఖర్ రెడ్డిని శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రోన్లతో సీడ్ బాల్స్ వెదజల్లిన అటవీ శాఖ





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 21)**

కనిగిరి మండల పరిధిలోని నందనమారెళ్లలో నడిచి చేరుకోవడానికి వీలుకాని పర్వత ప్రాంతాల్లో సోమవారం డ్రోన్ల సహకారంతో రావి, మద్రి, రేలా, నల్ల తుమ్మ, చింత, నెమలినారా చీమ చింత, సీమాతంగేడు సీడ్ బాల్స్ (విత్తన బంతులు) వెదజల్లే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొదిలి ఫారెస్ట్ రేంజర్ టి సీతారామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అడవుల విస్తీర్ణాన్ని పెంచి పచ్చదనాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సాంకేతికతను వినియోగిస్తూ అటవీ శాఖ అధునాతన డ్రోన్ల ద్వారా సీడ్ బాల్స్‌ను విస్తృతంగా వెదజల్లుతోందని తెలిపారు. చేరుకోవడం కష్టమైన కొండలు, దట్టమైన అటవీ ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా సీడ్ బాల్స్ వేయడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణాన్ని కవర్ చేయవచ్చన్నారు. దీని ద్వారా అడవులు క్షీణించిన ప్రాంతాల్లో వృక్ష సంపదను పెంపొందించడం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం, భూసారాన్ని మెరుగుపరచడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో చేపడుతున్న ఈ కార్యక్రమం అటవీ సంరక్షణలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఓ సక్రు నాయక్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధి రమేష్ బాబు, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులకు అండగా నిలిచే వేదికగా ఒంగోలు పార్లమెంట్ టీడీపీ నూతన కార్యాలయం

### నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి స్వామి, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 21)**

ఒంగోలు నగరంలోని భాగ్యనగర్ 4వ లైన్‌లోని 11వ అడ్డ రోడ్‌లో నిర్మాణంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులు, ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించడంతో పాటు, ఆధునిక సౌకర్యాలు, అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దసరా పండుగ నాటికి శ్లాబ్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సంబంధిత అధికారులు, ఇంజినీర్లకు సూచించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచి, నిర్ణీత గడువులోగా కార్యాలయ భవనాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

**పార్టీ కార్యక్రమాలకు సమన్వయ కేంద్రంగా నూతన కార్యాలయం**

ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఒంగోలు పార్లమెంట్ టీడీపీ నూతన కార్యాలయం పార్టీ నాయకులు, కార్యకర్తలకు శాశ్వత వేదికగా నిలుస్తుందని తెలిపారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా ఈ కార్యాలయం కీలక కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువగా పార్టీ కార్యక్రమాలను తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే వేదికగా నూతన కార్యాలయం ఉపయోగపడుతుందని అన్నారు.

**గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలి**

తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని డా ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా వివరించి, ప్రభుత్వ కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. పార్టీ అధిష్టానం నిర్దేశించిన కార్యాచరణకు అనుగుణంగా ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, మండపల్లి శ్రీను, పార్టీ కార్యాలయ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌కు ముడు అర్జీలు

**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 21)**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అందే అర్జీలను సత్వరమే పరిష్కరించనున్నట్లు మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ఎంపిడిఓ కె ధనలక్ష్మితో కలసి ముడు అర్జీలు స్వీకరించినట్లు మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ నిబంధనలకు లోబడి సత్వరమే పరిష్కారించే అర్జీలను వెంటనే క్లియర్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రభాకరరావు, ఎంపిడిఓ కె ధనలక్ష్మి, ఎపిఎం జి పెద సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పాలనా నినాదంతో ప్రభుత్వం ఎమ్మెల్యే జూలకంటి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 21)**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు నినాదమైన ప్రజల వద్దకే పాలన కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక వివిఎన్ గార్డెన్ నందు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సుపరిపాలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారని తెలిపారు. నిత్యం ప్రజా సమస్యలపై అధికారులతో కూటమి పార్టీల నాయకులతో ప్రజా గ్రీవెన్స్ నిర్వహించి, తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని వివరించారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా గడిచిన రెండేళ్ల పాలనలో వేల కోట్లతో జల్ జీవన్ మిషన్, అమృత్ స్కీం, వరికపూడిశెల ప్రాజెక్టులన్నీ పట్టాలెక్కాయని ఆయన వెల్లడించారు. మండాది, పట్లవీడు గ్రామాల మధ్య 500 ఎకరాల్లో టెక్స్టైల్ పార్క్, 800 ఎకరాల్లో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపనలు జరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణప్రియ, డిఆర్ఓ అద్దెయ్య, ఆర్డీవో మురళీకృష్ణ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి గబ్రూ నాయక్, జిల్లాస్థాయి అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెంటా వెంకట నాగేశ్వరరావు మృతి బాధాకరం

### నివాళులర్పించిన నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు, జిల్లా కమిటీ సభ్యులు



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 21)**

బద్వేల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్లో నివాసముండే నాగేంద్ర స్టూడియో, ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ కమిటీ మెంబర్ మెంటా వెంకట నాగేశ్వరరావు (66)మృతి చెందారు. మృతుడు మెంటా వెంకట నాగేశ్వరరావుకు భార్యతోపాటు ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు కలరు. బద్వేల్ పట్టణంలో మెంటా నాగేశ్వరరావు దాదాపు 45 సంవత్సరాలుగా సామాజిక సేవలో ఉంటూ అనేక ఆలయాల అభివృద్ధికి వారి వంతు సహాయ సహకారాలు అందజేస్తూ నిరుపేదలకు చేయూతనిస్తూ బద్వేల్ ప్రాంతంలో ప్రజల ఆధార అభిమానాలు పొందిన మెంటా వెంకట నాగేశ్వరరావు మృతి బద్వేల్లో కలవరపాటుకు గురిచేసింది. మెంట వెంకట నాగేశ్వరరావు దానధర్మాలకు ప్రత్యేకగా నిలుస్తూ ఎవరికి ఏ అవసరం వచ్చిన వారి వంతు సహాయ సహకారాలు అందించడంలో వాళ్ల కుటుంబం ఎప్పుడు ముందంటూ ఆర్యవైశ్యులు, రైతుల్లో, బద్వేల్ ప్రాంత ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తిగా నిలిచారు. చిన్న పెద్దల సైతం ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరిస్తూ ప్రేమ ఆప్యాయతగా ఉండేటువంటి వారు నాగేశ్వరరావు. అయితే మెంట నాగేశ్వరరావుకు గత నెల రోజుల క్రితం వచ్చిన బ్రెయిన్ స్ట్రోక్‌తో హాస్పిటల్లో చికిత్స పొందుతూ దాదాపు 20 రోజులు మృత్యువుతో పోరాడి చివరిగా తుది శ్వాస వదిలారు. నాగేశ్వరరావు మృతి చెందిన విషయం తెలుసుకున్న బద్వేల్ ప్రాంతంలో అనేక మంది ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ, ఆర్యవైశ్య వర్తక సంఘం, పట్టణ ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. సోమవారం మెంట వెంకట నాగేశ్వరరావు అంత్యక్రియల కార్యక్రమాన్ని నాగేంద్ర స్టూడియో వద్ద నిర్వహించారు. మెంటా వెంకట నాగేశ్వరరావు భౌతికయానికి పూలమాల, కర్పూరం, నెయ్యి వేసి నివాళులర్పించారు. అనంతరం మెంటా నాగేశ్వరరావు సేవలు గురించి పలువురు కొనియాడారు, నాగేశ్వరరావు మృతి చెందిన విషయం తెలుసుకున్న కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్, బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ మంచూరు సూర్యనారాయణరెడ్డి, దివ్య హాస్పిటల్, సీమాశీకు ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ క్రాంతి కుమార్, కాంట్రాక్టర్ పల్లె సుబ్బారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాచపూడి సాయికృష్ణ, జిల్లా పొలిటికల్ కమిటీ వైస్ చైర్మన్ సముద్రాల సుబ్బారావు, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మాజీ అధ్యక్షులు బచ్చు సుబ్రహ్మణ్యం, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లశీ కొండు వెంకటరమణ, సెక్రటరీ పబ్బతి చంద్ర శేఖర్,గౌరవ అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్, కేవి సుబ్బారావు, గౌరవ సలహాదారులు తులసి వెంకట శివ నారాయణ, ఆడిటర్ కమిటీ చైర్మన్ పత్తి వెంకట నాగేంద్రప్రసాద్, జిల్లా పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ పత్తి వెంకట నరసింహా రావు, జిల్లా ఉపాధ్యక్షులు కొలిశెట్టి నాగరాజా, వైభవ్ ప్రసాద్, ఉద్యోగుల కమిటీ వైస్ చైర్మన్ పబ్బతి చక్రపాణి, కడప జిల్లా జాయింట్ సెక్రెటరీ జొన్నలగడ్డ సుధాకర్, చాటకొండు వెంకట సుబ్బయ్య, చాటకొండ సుబ్బారావు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దేవతి వెంకట సుబ్బారావు, బచ్చు నాగేశ్వరరావు, సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు చప్పరపు శ్రీనివాసులు, దిండుకుర్తి సుబ్బరాయుడు, చిన్ని నరసింహా ప్రసాద్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వంకెల పెద్ద పోలిరెడ్డి ప్రముఖ పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, ఆర్యవైశ్య ప్రముఖులు రాష్ట్ర పూటీ వెంకటరత్నం, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలేపాటి సునీల్ కుమార్, కోట కృష్ణయ్య, రాఘవేంద్ర, దర్శి వెంకట సుబ్బయ్య, నారాయణ సత్య నారాయణ, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, నారాయణ, నితీష్ కుమార్, చెవుల క్రిష్ణమూర్తి, మాగం కిశోర్, కోట సంజీవ్ కుమార్, మెంటా వారి కుటుంబ సభ్యులుతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, వర్తక సంఘం కమిటీ సభ్యులు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, పట్టణ ప్రజలు ఆయన భౌతిక ఆయనకి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షించారు.









# గణపయ్యకు వీడ్కోలు.. కన్నులపండుగగా నిమజ్జనం..!

## వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కొత్తపట్నంలో సందడి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 21)
గణేష్ నవరాత్రుల సందర్భంగా కొత్తపట్నం సముద్రతీరం గణనాథుల నిమజ్జన వేడుకలతో కోలాహలంగా మారింది. చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఒంగోలు నగర పరిధి నుంచి పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాలు నిమజ్జనం కోసం కొత్తపట్నం తీరానికి తరలివచ్చాయి. సుమారు 600 వరకు వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలిరావడంతో తీరం మొత్తం సందడిగా మారింది.మేళతాళాలు, డీజే సంగీతాల మధ్య చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జన వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు.గ్రామాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద లడ్డూ వేలంపాటలు కూడా ఉత్సాహంగా జరిగాయి. గణనాథుడి చేతిలో పూజలందుకున్న లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటాపోటీగా వేలంలో పాల్గొని లడ్డూలను సొంతం చేసుకున్నారు.నిమజ్జనానికి భారీగా భక్తులు తరలిరావడంతో కొత్తపట్నం తీరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. టౌన్ డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సీఐ నాగరాజు, కొత్తపట్నం ఎస్.ఐ సుధాకర్, ఎస్ఐ సంపత్, మెరైన్ స్టేషన్ సీఐ సిబ్బందితో కలిసి నిమజ్జన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.







































